




# విజయభాను








విశాఖపట్నం, మంగళవారం 19-12-2017 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 96 పేజీలు : 8 వెల : 1 రూపాయి






## భాజపాకు పట్టంకట్టినందుకు
# ధన్యవాదాలు

- అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయ దుందుభి
- అభివృద్ధి, సుపరిపాలనకు పట్టం కట్టారు
- అలసట లేకుండా ప్రజలకు సేవ చేస్తా
- గుజరాత్‌లో భాజపా సిక్సర్
- భాజపా కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు
- ప్రధాని నరేంద్ర మోదీ

గుజరాత్: హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయ దుందుభి మోగించింది. ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వాన్ని మార్చే రాష్ట్ర ఓటర్లు ఈ దఫా కూడా అదే సాంప్రదాయాన్ని కొనసాగించారు. ఇప్పటివరకు ప్రతిపక్షంలో ఉన్న భాజపాకు ఘనవిజయాన్ని అందించారు. అవినీతిలో పీకల్లోతు కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదింపారు.

**భాజపాకు పట్టం..**

ఎన్నికల్లో మార్పు ఖాయంగా కనిపించింది. వాస్తవానికి గత యూపీ, మహారాష్ట్ర, హరియాణా ఎన్నికల్లో భాజపా ఎవర్నీ సీఎం అభ్యర్థిగా ప్రకటించలేదు. అందుకు భిన్నంగా పార్టీ ధుమాల్‌ను ఎంపిక చేసింది. భాజపాలో మరో బలమైన అభ్యర్థి శాంతకుమార్ ఉన్నప్పటికీ వయోభారం అడ్డంకిగా మారింది. హిమాచల్‌ప్రదేశ్ పూర్తిగా పర్వత సానువుల్లో ఉంది. ప్రయాణం సాఫీగా జరగాలంటే రహదారులు కీలకం. దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారుల నిర్మాణాన్ని చేపడుతామని భాజపా హామీ ఇచ్చింది.

**మోదీ ప్రభంజనం..**

2014 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని నాలుగు స్థానాలను భాజపా గెలుచుకుంది. నరేంద్రమోదీ ప్రభంజనంతోనే ఇది సాధ్యమైందని చెప్పవచ్చు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ మోదీ సుడిగాలి ప్రచారం నిర్వహించారు. భాజపా రాష్ట్రంలోకి అధికారంలోకి వస్తే ఆదర్శవంతమైన పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. మోదీ పిలుపుకు హిమాచల్ ప్రజలు స్పందించి భాజపాకు అపూర్వమైన విజయం అందించారు.

**వీరభద్రసింగ్‌పై అవినీతి ఆరోపణలు..**

రాష్ట్ర రాజకీయాల్లో కురువృద్ధుడైన వీరభద్రసింగ్ సీఎంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్‌నేతగా ఉన్న ఆయనపై గత కొన్నేళ్లుగా అవినీతి ఆరోపణలు రావడం, సీబీఐ, ఈడీలు విచారణ చేపట్టడం పార్టీ ప్రతిష్ఠ మసకబారింది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో

### గుజరాత్ (182)

| పార్టీ | గెలుపు |
|---|---|
| బిజెపి | 99 |
| కాంగ్రెస్ | 80 |
| ఇతరులు | 03 |

### హిమాచల్ ప్రదేశ్ (68)

| పార్టీ | గెలుపు |
|---|---|
| బిజెపి | 44 |
| కాంగ్రెస్ | 21 |
| ఇతరులు | 03 |

## ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారు



### నితిన్ గడ్కరీ

దిల్లీ: గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రెండు రాష్ట్రాల్లో భాజపా ప్రభుత్వ ఏర్పాటు దిశగా కొనసాగతుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిపోతే ఈవీఎంలు సరిగా లేవనడం సరికాదన్నారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. దేన్నైనా సమానంగా స్వీకరించాలని గడ్కరీ సూచించారు. గుజరాత్‌లో భాజపా ఆరోసారి తరువాయి 2లో

## ప్రజలు భారీ విజయం అందించారు



### నిర్మల సీతారామన్

న్యూఢిల్లీ : గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు భారీ విజయం అందించారని రక్షణ మంత్రి నిర్మల సీతారామన్ చెప్పారు. తమకు చేసిన వాగ్దానాలను ఏ పార్టీ నిలబెట్టుకోగలదో ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. అందరితో కలిసి, అందరి అభివృద్ధి చేసే పార్టీని ఓటర్లు ఎన్నుకున్నారని, ప్రజలు అభివృద్ధి రాజకీయాలకు బలమైన మద్దతును తెలియజేస్తున్నాయని అన్నారు.

## తెలంగాణ వర్రపదాయిని
# కాళేశ్వరానికి లైన్ క్లియర్

- ప్రాజెక్టుల పూర్తికి రేయింబవళ్లు శ్రమిద్దాం
- పనుల్లో జాప్యం సహించేది లేదు
- ప్రాజెక్ట్ పనులు పరిశీలించిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ : ఉత్తర తెలంగాణ వర్రపదాయిని కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తుది దశ పర్యావరణ అనుమతులకు కేంద్రం పచ్చజెండా ఊపింది. ఇప్పటికే శరవేగంగా కొనసాగుతోన్న కాళేశ్వరం పనులు.. తుది దశ పర్యావరణ అనుమతులు రావడంతో మరింత వేగవంతం కానున్నాయి. ఇంతకు ముందే అటవీ, భూగర్భ జలశాఖ, కన్‌స్ట్రక్షన్ మెషినరీ డైరెక్టరేట్ అనుమతులను కాళేశ్వరం ప్రాజెక్టు పొందిన తరువాయి 2లో

## ఫలితాలు నాకు సంతృప్తినిచ్చాయి



దిల్లీ: గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల్లో భాజపా విజయం వైపు పయనిస్తోంది. తొలుత రెండు చోట్లా కాంగ్రెస్, భాజపా పోటాపోటీగా ఉన్నాయి. అయితే క్రమంగా భాజపా బలం పుంజుకుని రెండు రాష్ట్రాల్లోనూ అధికారం చేపట్టే దిశగా పయనిస్తోంది.

అయితే సోమవారం పార్లమెంట్‌కు చేరుకున్న కాంగ్రెస్ నూతన అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎన్నికల ఫలితాలపై మీడియాతో మాట్లాడారు. ఫలితాలపై తాను సంతృప్తిగా ఉన్నానని చెప్పి లోపలికి వెళ్లిపోయారు. ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్న ఆశతో విలేకర్లు, పార్టీ కార్యకర్తలు ఉదయం నుంచే తరువాయి 2లో



## విశాఖ ఉత్సవాలలో దుకాణదారులు భాగస్వాములు కావాలి

- ప్రత్యేక రాయితీలతో ముందుకు రావాలి
- పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నంః ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు మూడు రోజుల పాటు విశాఖపట్నంలో నిర్వహించనున్న విశాఖ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు దుకాణదారులంతా సహకరించాలని జిల్లా కలక్టర్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో షాపింగ్ మాల్స్ తరువాయి 2లో

# విద్య, విజ్ఞానం, మానవత్వం పెంపొందాలి

### కేంద్ర సహాయ మంత్రి వై. సుజన చౌదరి

విశాఖపట్నం : విద్యాలయాల్లో విజ్ఞానంతో పాటుగా సామాజిక స్పృహ, మానవతా విలువలు నేర్పినపుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి వై. సుజనా చౌదరి పేర్కొన్నారు. నగరంలో నిర్వహిస్తున్న టెక్ సదస్సు ముగింపోత్సవానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సాంకేతికతను మంచి విజ్ఞానానికి ఉపయోగించుకోవాలని అన్నారు. వివిధ రంగాలలో వేగంగా, సులభంగా నేర్చుకునేందుకు, సులువుగా పనులుచేసుకునేందుకు వీలౌతుందన్నారు. అదే చెడు మార్గంలో వినియోగిస్తే అనేక అనర్ధాలకు కారణమౌతుందన్నారు. విద్యార్థులకు మానవీయ విలువలతో కూడిన విద్యను అందిస్తే వారు నేర్చుకున్న విద్యను, సాంకేతిక విజ్ఞానాన్ని సక్రమ మార్గంలో వినియోగిస్తారని చెప్పారు. దీనికి ఉదాహరణ నేటి కంప్యూటర్లు, సెల్ ఫోన్లు వినియోగమే తార్కాణమని తెలిపారు. మూడు రోజుల తరువాయి 2లో











# మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహం ప్రారంభం



భీమునిపట్నం : భీమునిపట్నం మండలం చిప్పాడలో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల వసతిగృహంను రాష్ట్ర మానవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. దీనిని తరుగతులు సంక్షేమ శాఖ 20 లక్షల నిధులతో దీనిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కా విజయబాబు, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ. నాగ భూషణరావు, ఎం.పి.పి యరబాల క్రిష్ణవేణి, వైస్ ఎం.పి.పి నాగమణి, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మణిశంకర్ నాయుడు జిల్లా రూరల్ టి.డి.పి. మహిళా అధ్యక్షురాలు కురిమిన. లీలా వతి, సర్పంచ్ మైలపల్లి.లక్ష్మణ, భీమిలి మండల టి.డి.పి.అద్యక్షులు డి.ఏ.ఎన్. రాజు, భీమిలి, తగరపువలస టౌన్ టి.డి.పి. అద్యక్షులు గంటా.నూకరాజు, కొప్పల రమేష్, యరబాల అనిల్ ప్రసాద్, తదితర టి.డి.పి. నాయుకులు అధికారులు పాల్గొన్నారు.

## ఏపీని రెండు సామాజిక వర్గాలే పాలిస్తున్నాయి

### – కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్

విశాఖపట్నం : గత 60 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని రెండు సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులే పాలిస్తున్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక న్యాయం అవసరం అని కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతామోహన్ అన్నారు. సోమవారం స్థానిక విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం 6 శాతం మాత్రమే ఉన్న రెండు వర్గాలవారే రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. ఇందుకు గాను రాష్ట్రంలో ఉన్న దళితులు, కాపులు, ఒబిసీలు మొదలగు అన్ని వర్గాలకు చెందిన వారు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. 60 సంవత్సరలలో ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన వారు ఒక్కరూ ముఖ్యమంత్రి కాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన పదవి నుంచి తప్పుకొని మిగతా సామాజిక వర్గాల వారికి అవకాశం కల్పించాలన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కావాలని కేవలం అధికారం కోసం జగన్ చేస్తున్న పాదయాత్ర వెంటనే నిలిపివేయాలన్నారు. రాష్ట్రంలో ఒక్క పేదవాడికీ కూడా న్యాయం జరగట్లేదన్నారు. ముఖ్యమంత్రి ఊరికే విదేశాలకు ప్రయాణాలు సరికాదన్నారు. చంద్రబాబు ఇప్పటి వరకు 600 అబద్దాలు చెప్పారన్నారు. అందుకే అతనిని అబద్ధాల నాయుడు అని పిలుస్తారన్నారు. విశాఖలో ఏర్పాటుచేసిన హెలీటూరిజంతో ఎవరికీ ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు.

## క్రాంతినగర్‌లో కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### -ఎమ్మెల్యే గణబాబుకు శ్రీక్రాంతి కాపు, తెలగ సంక్షేమ సంఘం వినతి



సింధియా: జీవీయంసీ 49వ వార్డు క్రాంతినగర్ లోనున్న కాపు, తెలగ మహిళల ఉపాధి నిమిత్తం కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీక్రాంతి కాపు,తెలగ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సంఘం ప్రతినిధులు పశ్చిమ తెదేపా ఎమ్మెల్యే పి.గణబాబుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా కాపు సంఘం ప్రతినిదులు మాట్లాడుతూ వార్డులో సుమారు 250 కాపు, తెలగ సామాజిక వర్గాల కుటుంబాలు నివసిస్తున్నాయని, వారి ఉపాధి నిమిత్తం కాలనీలో కాపు కార్పోరేషన్ ద్వారా కుట్టుమిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గణబాబుకు వినతి పత్రాన్నివ్వడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందించినవారిలో వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జిసోమేష్, గల్లా శ్రీనివాస్, మజ్జి మాలినాయుడు, దుల్లాశ్రీనివాసరావు, పప్పల గోపాలం, సిధిరెడ్డి శంకరరావు, తోటగణేష్, కుర్రు మంగ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

భీమునిపట్నం బీచ్ వద్ద గల జీసేస్ పార్క్ వద్ద ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఆర్.ఎస్.డి.పి.ఎ.ఎన్.రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు స్నేహాన్ని పెంపోదిస్తాయిని అన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఏసు సువార్తను ఏ.ఎం.జి అడ్వయిజర్ కె.దేవదానం ,డాక్టర్ శ్యామ్ మేథ్యు వినిపించారు. ఈ వేడుకల్లో ఏ.ఎం.జి విద్యార్థినులు ప్రదర్శించిన ఏసు గీతాలు, ఏసు జననం నాటిక ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కా విజయబాబు, భీమిలి టి.డి.పి.టౌన్ అధ్యక్షులు గంటా.నూకరాజు, వై.ఎం.సి.ఎ.అధ్యక్షులు కె.ఎస్.ఎం.సుధాకర్, ఆంధ్రా బాప్టిస్ట్ చర్చ సభ్యులు సుందర్ సింగ్, పి.ఎస్.చందు, ప్రేమనాథం, విజయకుమార్ పాల్గొన్నారు.

## రావులపాలెంలో బిజెపి విజయోత్సవ సంబరాలు

రావులపాలెం : స్థానికంగా వెదిరేశ్వరం రోడ్డులో గల బిజెపి కార్యాలయంలో సోమవారం విజయోత్సవ సంబరాలు అంబ రాన్నంటాయి. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లలో బిజెపి ఘన విజయం సాధించడంతో జిల్లా కార్యవర్గ సభ్యులు కంకటాల వెంకటరత్నం (నాని) ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భముగా నాని మాట్లాడుతూ ఇప్పటికే బిజెపి 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉందని, 2019 ఎన్నికల్లో నరేంద్రమోడి నాయకత్వంలో మరల బిజెపి అధికారం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నందం లక్ష్మి, తలారి లలిత, జి. కనకరాజు, జనిపిరెడ్డి తాతారావు, ఎ. దుర్గా ప్రసాద్, ముత్యాల వీరభద్రరావిఉ, ఎమ్. మోహన్, కె. అరుణ కుమార్, కె. దుర్గా ప్రసాద్, బి. సాయి మనోజ్, వై. మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పింఛను దార్లతో చలో కాకినాడ



రావులపాలెం : అర్హులైన పింఛనుదార్లకు పింఛన్లు ఇవ్వకుండా తనవారు మనవారంటూ టిడిపి నాయకులు తమ వారికే పింఛన్లు అందజేస్తున్నారంటూ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆరోపించారు. సోమవారం రావులపాలెం వైఎస్సార్‌సిపి కార్యాలయం వద్ద నుండి నియోజక వర్గ పరిధిలో సుమారు 400 మంది అర్హులైన పింఛను దార్లతో 8 బస్సులో కాకినాడ కలెక్టరు కార్యాలయానికి వినతి పత్రాలు ప్రజావాణిలో అందించడానికి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, కర్రి నాగిరెడ్డి, వైస్ ఎమ్‌పిపి దండు వెంకట సుబ్రహ్మణ్య వర్మ, మార్గన గంగాధర్, అప్పారి విజయకుమార్, ముత్యాల వీరభద్రరావు, తమ్మన శ్రీను, దొమ్మేటి అర్జునరావు, కనుమూరి శ్రీనివాసరాజు, నెల్లి లక్ష్మీపతి, మట్టపర్తి వెంకటరావు, కప్పల నాగేశ్వరరావు, మోటుపల్లి వెంకన్న, పులుగుర్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండిక్స్ ఉచిత ఆడపిల్లల వైద్య ఆరోగ్య శిభిరం



అచ్యుతాపురం: స్థానిక ప్రశాంతి కళాసాలలో బ్రాండిక్స్ పరిశ్రమ ఆద్వర్యంలో ఆదివారం ఉచిత ఆడపిల్లల వైద్య ఆరోగ్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో కౌమార దశలో ఉన్న బాలికలు తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. ఆంధ్ర యూనివర్శిటీ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగం విద్యార్థులు కౌమార దశలో ఉన్న బాలికలు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాల గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రతి నెలా 1వ, 3వ ఆదివారాల్లో ఉచిత ఆడపిల్లల వైద్య శిభిరం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని 12 నుండి 24 సంవత్సరాల యువతలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాండిక్స్ జిఎమ్-హెచ్‌ఆర్ ఉదిత వీరబాబు, లోకేష్ నాంబారు, శ్రీనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనారణ్యంలోకి మావోయిస్టు, దళ సభ్యుడు



విశాఖపట్నం : విశాఖ ఏజెన్సీలోని పలు విధ్వంసకర సంఘటనల్లో కీలకపాత్ర పోషించిన గాలికొండ ఏరియా కమిటీ ఎసీఎం స్థాయి సభ్యుడు ఒకరు, ఆదే కమిటీకి చెందిన దళ సభ్యుడు మరొకరు సోమవారం ఉదయం జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. విశాఖ రూరల్ ఎస్పి రాహుల్‌దేవ్ శర్మ ఎదుట లొంగిపోయారు. వీరిలో కొయ్యూరు మండలం బూదరళ్ల పంచాయతీ బాలరేవుల గ్రామానికి చెందిన గెమ్మిలి కిషోర్- ఎలియాస్ చిట్టిబాబు లొంగిపోయారు. ఇతడు 2012 నుంచి 2017 వరకు అత్యంత కీలకంగా మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొన్నాడు. ఇతడితోపాటు కొయ్యూరు మండలం బూదరాళ్ల పంచాయతీ అన్నవరం గ్రామానికి చెందిన సింద్రీ శోభన్‌కూడా లొంగిపోయాడు. చివరకు మావోయిస్టులుగా ఉంటూ ఏమీ సాధించలేమని తమ జీవితాలు చిద్రమౌతున్నాయని భావించి ఎస్పి ఎదుట లొంగిపోయినట్లు ప్రకటించారు.

## డయాఫ్రం వాల్ నిర్మాణం పనులు 2018 మేలోగా పూర్తి

### - ఏపి మంత్రి దేవినేని ఉమా







పోలవరం : పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్యమైన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను 2018మేలోగా పూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పాపుర. పోలవరం ప్రాజెక్టు పనులను మంత్రి దేవినేని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పోలవరం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ప్రాజెక్టు ప్రధాన పనుల్లో ఒకటైన డయాఫ్రం వాల్ పనులను ఈ సీజన్ మే నెలలోగా పూర్తి చేసే లక్ష్యంతో ఉన్నామని, ఎల్.అండ్.టి., బావర్ కంపెనీలు 800మీటర్ల మేర పనులు పూర్తి చేసామన్నారు. స్పిల్ వే సంబంధించి కాంక్రీట్ పనులు మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అప్రోచ్ ఛానల్, స్పిల్ ఛానల్ తవ్వకం పనులు మరింత వేగవంతం చేయాలని, వీటి ద్వారా వచ్చే కొండ రాయిని కాపర్ డ్యాం, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం నిర్మాణంలో ఉపయోగపడుతుందన్నారు. ప్రాజెక్టు గేట్ల నిర్మాణం పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరిశీలించే నిమిత్తం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ ఈ నెల 23వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రితో కలసి పోలవరంలో పర్యటిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్పిల్ వే వద్ద ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రాజెక్టు ప్రగతిని తెలియజేస్తామని, అంతేకాక పనుల ప్రగతిని కేంద్ర మంత్రి ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలిస్తామన్నారు. పర్యటన అనంతరం ప్రాజెక్టు పనుల మరింత వేగవంతం పుంజుకుంటాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేసారు.

## 130 మందికి ఉచిత హోమియో పరిక్షలు

భీమినిపట్నం : స్థానిక చిన్నబజారులో గల కలిగొట్ల స్నిగ్ధ శ్రీదెవి ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం కు సుమారు 130 మందికి ఉచిత పరిక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మెన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ క్రమం తప్పకుండా హోమియో మందులు వాడితే దీర్ఘకాలిక వ్యాధులు నుంచి కూడా ఉపసమనం పొంద వచ్చును అని అన్నారు. దీనిలో డాక్టర్లు పి.జగన్నాథమ్, శ్రీవాస రావు, ప్రసాద్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ప్రజలు అభివృద్ధికి పట్టంకట్టారు

అధికారం చేపట్టడం ఖాయమైంది. సాధారణ మెజార్టీ (92)ని సాధించిన ఆ పార్టీ సెంచరీకి చేరువలో ఉంది. మరోవైపు హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భాజపా ప్రభంజనం సృష్టిస్తోంది. సాధారణ మెజార్టీ 35 కాగా.. ప్రస్తుతం భాజపా 22 స్థానాల్లో గెలుపొంది.. మరో 23 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## ఫలితాలు నాకు సంతృప్తినిచ్చాయి

కాంగ్రెస్ కార్యాలయంలో ఉన్నారు. అయితే ఫలితాలు భాజపాకు అనుకూలంగా వస్తుండటంతో విలేకర్లు, పార్టీ కార్యకర్తలు నెమ్మదిగా కాంగ్రెస్ కార్యాలయం నుంచి వెళ్లిపోయారు. కార్యాలయంలో ఉన్న వారు ఫలితాల విషయమై మీడియాతో మాట్లాడటానికి నిరాకరించారు.

## భాజపాకు పట్టంకట్టినందుకు ధన్యవాదాలు

అవినీతి పెరిగిపోయిందని భాజపా నిర్వహించిన ప్రచారానికి విశేషమైన స్పందన లభించింది. మద్యం, మైనింగ్, అటవీ... తదితర రంగాల్లో కుంభకోణాలు బయటపడటం ప్రభుత్వాన్ని కుదిపివేశాయి. వీటితో బాటు కాంగ్రెస్‌లో వర్గ రాజకీయాలు జోరుగా సాగాయి. వీరభద్రసింగ్ వయోభారం కూడా పార్టీకి ప్రతిబంధకంగా మారడంతో ఓటమి తప్పలేదు.

క్షీణించిన శాంతి భద్రతలు..

వీరభద్రసింగ్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయి. ప్రశాంతమైన రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరగడం రాష్ట్రంలో క్షీణిస్తున్న శాంతిభద్రతలకు నిదర్శనమని ప్రతిపక్షాలు ఆరోపించాయి. కొట్‌కాయ్ ప్రాంతలో పాఠశాల బాలికపై కొందరు దుండుగులు హత్యాచారం చేయడం సంచలనం సృష్టించింది. ఈ దారుణ ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆందోళనకు దిగారు. గుడియా కేసుగా పేరుపొందిన ఈ అంశం రాష్ట్ర ప్రజలపై తీవ్రంగా ప్రభావం చూపిందని చెప్పవచ్చు. సీఎం వీరభద్రసింగ్ దీనిపై ఆలస్యంగా స్పందించడంతో జరగవలసిన నష్టం అప్పటికే జరిగిపోయింది. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ప్రచారం కూడా ఓటర్లను ఆకర్షించలేక పోవడంతో పాటు అవినీతి రహిత పాలనకు ఎలాంటి చర్యలు చేపట్టనున్నారో వెల్లడించలేదు. దీంతో పాటు సంప్రదాయం ప్రకారం ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వాన్ని మార్చే విధానంవైపు ఓటర్లు మొగ్గు చూపడంతో కాంగ్రెస్ ఓటమిని మూటగట్టుకుంది.

గుజరాత్‌లో భాజపా సిక్సర్

గుజరాత్‌లో మరోసారి కమలం వికసించింది. వరుసగా ఆరోసారి ఆ పార్టీ అక్కడ విజయం సాధించింది. సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపులో ఆ పార్టీ సాధారణ మెజార్టీ (92)కి అవసరమైన స్థానాలను గెలుచుకుంది. మరికొన్ని స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది.

ప్రస్తుతం 92 స్థానాల్లో గెలుపొందిన భాజపా మరో 8 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. అయితే ఓట్ల లెక్కింపు ప్రారంభంలో భాజపాకు కాంగ్రెస్ గట్టిపోటీ ఇచ్చింది. ఓ దశలో రెండు పార్టీల మధ్య పోటీ నువ్వానేనా? అన్నట్లు సాగింది. అయితే భాజపా క్రమంగా పుంజుకొని ఆధిక్యంగా దిశగా దూసుకెళ్లింది. ఇతరులు రెండు చోట్ల విజయం సాధించారు.

ప్రధాని నరేంద్రమోదీ, ఇటీవల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రాహుల్‌గాంధీ ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దీంతో గుజరాత్ ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. చివరికి ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ భాజపా ఇక్కడ విజయం సాధించింది. మరోవైపు ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు మించి కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ఫలితాలను సాధించింది.

విజయాలపై మోదీ తొలి స్పందన

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఉదయం పార్లమెంటు వెలుపల తన వాహనం నుంచి దిగిన వెంటనే అందరికీ విజయ చిహ్నాన్ని చూపించారు. అప్పటికి గుజరాత్‌లోని పలు స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ గుజరాత్, హిమాచల్ రాష్ట్రాల్లో బీజేపీ గెలుపు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వ విజయంగా అభివర్ణించారు. ఈ రెండు రాష్ట్రాల్లోనూ మంచి ఆధిక్యతతో ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## విద్య, విజ్ఞానం, మానవత్వం పెంపొందాలి

జరిగిన టెక్ సదస్సును విజయవంతంగా నిర్వహించేందుకు అభినందనలు తెలియజేశారు. ఈ సదస్సులో 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యాలను అందరికీ తెలియజేశారన్నారు. భవిష్యత్తులో విజ్ఞానపు పోకడలు, వాటి వినియోగానికి సంబంధించి విద్యాలయాల్లో బోధించే విధానాలను రూపొందించేందుకు చర్చించడం ముదావహమన్నారు. విద్యార్థులు డిగ్రీలతో పాటు ఉత్తమ పౌరులుగా రూపొందడం ముఖ్యమని, అవసరమైన చెడు పోకడలు కలిగిన విషయాల పట్ల ఆకర్షణలకు గురి కాకూడదన్నారు. వాటి మూలంగా నేర ప్రవృత్తి, బుద్ధి వైకల్యం, బేలతనాలకు లోనౌతారని వెల్లడించారు. విజయవంతంగా ప్రశాంతమైన జీవితం గడిపేందుకు అవసరమైన విద్యను అభ్యసించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయంబర్స్‌మెంట్ మెరిట్ విద్యార్థుల ప్రవర్తన, ప్రతిభల ఆధారంగా వుంటే బావుంటుందని అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టెక్ సదస్సు విజయవంతమయిందన్నారు. విద్యార్థులకు, విద్యారంగ నిపుణులకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. ఈ సదస్సును ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ సంవత్సరం డిసెంబర్ 16వ తేదీ నుండి 18 వరకు నిర్వహించాలన్నారు. సాంకేతిక విద్యను మానవత్వానికి అన్వయించడం అనే అంశంపై చర్చించి విజన్ డాక్యుమెంట్ రూపొందించాలని చెప్పారు. 75 దేశాలకు చెందిన 800 మంది ప్రతినిధులు హాజరయ్యారని, ప్రపంచంలో మానవత్వంతో కూడిన విద్యను ప్రోత్సహించడంలో ఎదురౌతున్న సవాళ్లను అధిగమించేందుకు మేథోమథనం చేశారన్నారు. యువ ప్రతినిధులు ఎంతో ఉత్సుకతతో పాల్గొన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో డిజిటల్ విద్యను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, ఈ విషయంలో యునెస్కో తమ వంతు సహకారం అందించాలని కోరారు. విశాఖను యునెస్కో హబ్‌గా తీర్చిదిద్దాలన్నారు. సామాజిక ఆర్థిక స్వావలంబనకు ఐటి రంగాన్ని ఉపయోగించుకునేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ శాఖలలో హాజరుకు, నైపుణ్యాభివృద్ధికి, వివిధ రంగాలలో వేగంగా పనులు పూర్తి చేయడానికి ఐటి సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు.

సాంకేతిక విద్య కమిషనర్ ఉదయలక్ష్మి స్వాగతోపన్యాసం ఇస్తూటెక్ సదస్సు జరిగిన తీరును వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యునెస్కో, ఎంజిఐఇపిలతో రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. సదస్సులో పాల్గొన్న విద్యార్థులు, దేశం నుండి, విదేశాల నుండి హాజరయిన ప్రతినిధులు, మేథావులు సదస్సుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మంత్రి గంటా శ్రీనివాసరావు కేంద్ర మంత్రి సుజనా చౌదరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో యునెస్కో డైరెక్టర్ అనంతదురయ్యప్ప, అమెరికా ప్రవాసాంధ్రుల ప్రతినిధి జయరామ్ కోమటి, తిరుపతి పార్లమెంటు సభ్యులు వరప్రసాద్, శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి, జిల్లా కలెక్టర్ ప్రవీణ కుమార్, జె.సి. డాక్టర్ జి. సృజన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరానికి లైన్ క్లియర్

విషయం విదితమే. తెలంగాణ జీవనాడి అయిన ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్ధిపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సంగారెడ్డి, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, నిర్మల్, మేడ్చల్, పెద్దపల్లి జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టు పనుల పురోగతిని సీఎం కేసీఆర్ స్వయంగా పరిశీలించిన విషయం విదితమే. ఇటీవలే సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల బాట పట్టి రెండు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు పనులను పరిశీలించారు. త్వరలోనే ఈ ప్రాజెక్టుకు తుది దశ పర్యావరణ అనుమతులు వస్తాయని చెప్పిన సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రాజెక్టుల పూర్తికి రేయింబవళ్లూ శ్రమిద్దామని చెప్పారు. అవసరమైతే మూడు షిఫ్టుల్లోనూ పనులు చేయాలని సీఎం సూచించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు అత్యంత ముఖ్యమైనది కాబట్టి.. జూన్‌లోగా పంప్‌హౌస్‌లు పూర్తి కావాలని అధికారులను సీఎం ఆదేశించారు. వచ్చే వానకాలం నాటికి రైతులకు గోదావరి నీళ్లు ఇవ్వాలని సీఎం చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో జాప్యం సహించనని సీఎం హెచ్చరించిన విషయం విదితమే.

## విశాఖ ఉత్సవాలలో దుకాణదారులు భాగస్వాములు కావాలి

ప్రతినిధులతో కలక్టర్ సమావేశం నిర్వహించారు. పండగ వాతావరణంలో నిర్వహించే విశాఖ ఉత్సవాల్లో కస్టమర్లను ఆకర్షించేందుకు మూడు రోజుల పాటు ప్రత్యేక రాయితీలను అందించాలని కోరారు. అదే విధంగా ఉత్సవాల వేదికల వద్ద స్టాల్స్ పెట్టేందుకు, ప్రత్యేక రాయితీ కల్పించే దుకాణదారులు వారి వివరాలను వాణిజ్య శాఖాధికారి ద్వారా తమకు అందజేయాలని అన్నారు. దుకాణాలను మూడు రోజుల పాటు విద్యుత్ కాంతులతో అలంకరించడంతో పాటు, విశాఖ ఉత్సవాల లోగోను, పోస్టర్లను ప్రచారం నిమిత్తం ప్రదర్శించాలన్నారు. కస్టమర్లకు బహుమతి కూపన్లను ఇచ్చి బాక్సులో వేసేలా చూడాలని, ఏ రోజుకారోజు రాత్రి వేళల్లో డ్రా తీసి బహుమతులను అందజేయాలన్నారు. అదే విధంగా ఆఖరు రోజున కూడా పెద్ద బహుమతిని అందజేయాలని ఈ విషయంపై ప్రచారం గావించాలని కలక్టర్ కోరగా సినిమా హాళ్లలో ప్రదర్శన చేయాలని దుకాణదారులను కోరారు. అన్ని విధాలా ప్రభుత్వ పరంగా ప్రచారం గావిస్తామని, ఉత్తమంగా ఆకర్షించిన దుకాణదారులకు లక్కీ విన్నర్ బహుమతిని కూడా అందజేస్తామని అన్నారు.

సంయుక్త కలక్టర్ జి. సృజన మాట్లాడుతూ దుకాణదారులకు వారి ఉత్పత్తులను, వస్త్రాలను విక్రయించుకోవడానికి ఈ ఉత్సవాల ద్వారా మంచి అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా మూడు రోజుల ఉత్సవాలను స్పాన్సర్ చేసేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నామని, వారి ఆసక్తి మేరకు వారి సంస్థలను బ్యాక్ డ్రాప్ ద్వారా లేదా వాయిస్ ద్వారా లేదా ఇతర ప్రచార పద్ధతుల ద్వారా చేపట్టుకొనుటకు కూడ అవకాశం వుంటుందని అన్నారు. ఈవెంట్ వారీగా వివరాలను అందజేస్తామని, దుకాణదారులు వారి వివరాలను అందించాలని అన్నారు. విశాఖ ఉత్సవాలు నగరం మొత్తం నిర్వహిస్తామని, ప్రతీ వేదిక వద్ద పండగ వాతావరణం కనపడేలా దుకాణదారులు సహకరించాలని, ఈ ఉత్సవాలు విజయవంతంగా గావించడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఏసీపీలు ప్రభాకరరావు, రవికుమార్, పర్యాటక శాఖ ఈడీ శ్రీరాములు నాయుడు, వాణిజ్య పన్నుల శాఖ, పర్యాటక శాఖల అధికారులు హాజరైనారు.

# విజయభాను సంపాదకీయం

## సోనియా ప్రభావం

తెలంగాణ ప్రజల ఆకాంక్షను కూడా సోనియా అర్థం చేసుకున్నారనే భావన ఇక్కడి ప్రజలకు ఉన్నది. కానీ 2004లో అధికారానికి వచ్చిన వెంటనే, లేదా కేసీఆర్ నిరాహార దీక్ష పట్టినప్పుడే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయవలసింది. కానీ సుదీర్ఘ పోరాటం చేయవలసి రావడంతో, ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కలేదు. కాంగ్రెస్ పార్టీకి పందొమ్మిదేండ్లు సారథ్యం వహించిన సోనియా గాంధీ- తనయుడు రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష పదవి స్వీకరిస్తున్న నేపథ్యంలో- ఇక వైదొలుగడమే తన పని అని చెప్పారు. సోనియా వైదొలుగుతున్నారనే మాట సంచలన వార్తగా మారిపోయింది. కానీ ఆ వెంటనే సోనియా పార్టీ పగ్గాలు వీడుతున్నారే తప్ప, క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించడం లేదనే వివరణ పార్టీ వర్గాల నుంచి వెలువడింది. స్వాంతంత్ర్యానికి ముందు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూతో సహా అనేకమంది అతిరథ మహారథులు కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించారు. భారత గణతంత్రం అవతరించిన తర్వాత మాత్రం క్రమంగా కాంగ్రెస్ పార్టీ నెహ్రూ కుటుంబం చేతిలోకి పోయిందనేది వాస్తవం. ప్రధాని ఇందిరా గాంధీ కోడలుగా, ప్రధా ని రాజీవ్ గాంధీ భార్యగా ఆమె రాజకీయాల్లో తలదూర్చకుండా తన పరిధిలోనే ఉండేవారు. కానీ రాజీవ్ గాంధీ హత్య జరిగిన తర్వాత సోనియా రాజకీయ ప్రవేశానికి అనుకూల పరిస్థితి ఉన్నప్పటికీ, ఆమె అనాసక్తి ప్రదర్శించారు. కానీ ఆమె ఎంతోకాలం ఆ నిర్లిప్తతతో లేరు. కాంగ్రెస్ పార్టీని సంక్షోభం నుంచి గట్టెక్కించి, అంతిమంగా రాహుల్‌గాంధీకి పట్టంకట్టే వరకు తాను అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించారు. పందొమ్మిదేండ్ల కిందట ఈ కాంగ్రెస్ పార్టీ సారథ్య బాధ్యత లు స్వీకరించినప్పుడు సోనియా ఇంతకాలం కొనసాగుతానని ఊహించారా అనేది సందేహమే. రాహుల్ గాంధీలో నాయకత్వ లక్షణాలు కొరవడటంతో సోనియాపై నాయకత్వ భారం కొనసాగింది. గతంతో పోలిస్తే రాహుల్ గాంధీ రాజకీయాలకు కొంత అలవాటు పడినట్టు కనిపిస్తున్నారు. ఏడు పదుల వయసు దాటిన సోనియా మొదట్లో ఉన్నంత ఆరోగ్యంగా లేరు. రాహుల్‌గాంధీ పార్టీ అధ్యక్ష బాధ్యతలను శనివారం స్వీకరిస్తున్న నేపథ్యంలో సోనియా తాను వైదొలుగుతున్న సూచనలిచ్చారు. కానీ సోనియా క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలుగుతారనేది రాజకీయ పరిశీలకులు నమ్మలేకపోతున్నారు. దీనికి కారణం రాహుల్ గాంధీ ఇంకా సోని యా సలహాలు, సూచనలు లేకుండా నెట్టుకురాగలుగుతారనే నమ్మకం లేకపోవడం వల్లనే. సోని యా ఇప్పటికీ పార్లమెంటరీ పార్టీ నాయకురాలిగా ఉన్నారు. రాజకీయాల్లో రాహుల్ ఇప్పటికీ పట్టు చిక్కలేదు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు కూడగట్టాలం టే, ఇతర పక్షాలతో సంప్రదింపులు జరిపే ఉన్నత స్థాయి సోనియాకు ఉన్నదే తప్ప రాహుల్‌కు కానీ, మరే సీనియర్ పార్టీ నేతకు కానీ లేదు. సోనియా ఈ స్థాయిని సాధించుకోవడం వెనుక ఆమె సాగించిన కృషి ఉన్నది. రాజీవ్ హత్య జరిగిన తర్వాత మూడేండ్లకు సోనియా పార్టీ నాయకత్వ బాధ్యత లు స్వీకరించినప్పటికీ, అది అంత సులభంగా సాధ్యపడలేదు. రాజీవ్ హతులైన వెంటనే ఆమె నాయకత్వానికి అనుకూల పరిస్థితి ఉన్నప్పటికీ, ఆ తర్వాత మూడేండ్లలో పరిస్థితి మారిపోయింది. పీవీ వంటి రాజకీయ ఉద్ధండుడు ప్రధానిగా ఉన్నప్పుడు సోనియా ప్రభావం నిర్వీర్యం కావడం మొదలైంది. ప్రతికూల పరిస్థితుల్లో ఎదురీది, చివరికి పార్టీ నాయకత్వాన్ని దక్కించుకున్నారు. 1999 లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం తర్వాత, కార్యకర్తలకు పార్టీ భవిష్యత్తు పట్ల ఆశలు సన్నగిల్లాయి. ఈ స్థితిలో కాంగ్రెస్ పార్టీని 2004లో గెలిపించారు. దశాబ్దం పాటు మళ్ళా కాం గ్రెస్ పాలన సాగిందంటే సోనియా రాజకీయ చతురతే కారణం. అధికారంలో ఉన్నా, లేకున్నా కాంగ్రెస్‌తో పాటు, లౌకిక పక్ష రాజకీయాలకు సోనియా కేంద్ర బిందువు కాగలిగారు. సోనియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న దాదాపు రెండు దశాబ్దాల కాలంలో పార్టీలో నూ, ప్రభుత్వంలోనూ తనదైన ముద్ర వేయగలిగారు. యూరోపియన్ ఉదారవాద ప్రజాస్వా మ్య భావనల ప్రభావం సోనియాపై ఉండి ఉంటుంది. రాష్ట్రాల ముఖ్యమంత్రులను పూర్తికాలం కొనసాగనిచ్చారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పటికీ, జాతీయ సలహా మండలి ద్వారా అనేక ప్రగతిశీల చట్టాలు చేయించగలిగారు. జాతీయ ఉపాధి పథకం, సమాచార హక్కు, విద్యా హక్కు, ఆహార భద్రత, సామాజిక భద్రత మొదలైన చట్టాలు చేయడం వెనుక సోనియా ప్రోద్బ లం ఉన్నదనవచ్చు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను కూడా సోనియా అర్థం చేసుకున్నారనే భావన ఇక్కడి ప్రజలకు ఉన్నది.

## ఎన్‌టిపిసి భూముల్లో చెట్ల ఫలసాయాన్ని అక్రమంగా కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



అచ్యుతాపురం: ఎపిఐఐసి సేకరించిన భూములలో గల చెట్ల ఫలసాయం అక్రమంగా కాజేస్తున్న దళారులను, వారికి సహకరిస్తున్న ఎన్‌టిపిసి అధికారులపైనా చర్యలు తీసుకోవాలని సెజ్ భూ నిర్వాసితులు డిమాండ్ చేసారు. సోమవారం ఎన్‌టిపిసి భూముల్లో గల చెట్లు ఫలసాయం, ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించాలని తాహశీల్దార్ కార్యాలయంలో డెప్యూటి తాహశీల్దార్ నాగేశ్వర్రావుకి ఎన్‌టిపిసి పూడిమడక గ్రామ రెవెన్యూ పరిధిలో గల సెజ్ భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేసారు. అచ్యుతాపురం, రాంబిల్లి మండల పరిదిలో ఎన్‌టిపిసి ప్రాజెక్ట్ నిర్మాణానికి రైతుల వద్ద నుండి ఎపిఐఐసి సేకరించిన భూములలో గల ఫలసాయమును అక్రమంగా కాజేస్తున్న వారిని, అలాగే వారికి సహకరిస్తున్న అదికారులపైనా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పడి వరకూ అక్రమంగా ఫలసాయం కాజేస్తున్న వారి నుండి డబ్బును తిరిగి తిసుకోవాలన్నారు. ఎన్‌టిపిసి ప్రాజెక్ట్‌కు భూములిచ్చిన రైతులకు ఫలసాయం పొందేలా అనుమతులు ఇప్పించి గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆర్‌ఆర్ ప్యాకేజీ నిర్వాసితులకు ఉపాది కల్పించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో చోడిపల్లి అప్పారావు, ఒరుపుల అప్పలరాజు, చోడిపల్లి పెంటయ్య, మామిడి సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## పర్యావరణ సమస్యలకు పరిష్కారాలు చూపాలి

రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి



సదస్సును ప్రారంభిస్తున్న రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి

ఏయూ : పర్యావరణ సమస్యలకు తగిన పరిష్కారాలను చూపాలని ఏయూ రెక్టార్ ఆచార్య కె.గాయిత్రీ దేవి అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న వారం రోజుల వర్క్‌షాప్ 'పవర్ ఎలక్ట్రానిక్ టెక్నాలజీస్ అండ్ అపర్చునుటీస్' ను అమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిత్యం మనం ఉపయోగించే ప్రతీ ఉపకరణంలో పవర్ ఎలక్ట్రానిక్స్ ఇమిడి ఉందన్నారు.ఈ రంగంలో చురుకైన పరిశోధనలను నిర్వహించాలని సూచించారు. నాణ్యమైన ఉపకరణాలను తయారు చేసే దిశగా ఆవిష్కరణలు సాగాలన్నారు. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలచడానికి ఈ పరిశోధనలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు.ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని మాట్లాడులూ శాస్త్రీయ దృక్పథాలు, పరిశోధనలు నిరంతరం కొనసాగాలని, వీటికి తగిన ప్రోత్సాహం అందించడం అవసర మన్నారు. దేశ ఆర్థిక ప్రగతికి ఇంధన వనరులు ఎంతో అవసరమన్నారు. ఇంధన శక్తిని ఉత్పత్తి చేయాలని, అదే సమయంలో కొన్ని పరిమితులను అనుసరించడం శ్రేయోదాయకమన్నారు. ఉత్పత్తి, సరఫరాలో ఎదురవుతున్న నష్టాలను నియంత్రించడం ఎంతో అవసర మన్నారు. బార్క్ రీజినల్ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పవర్ ఎలక్ట్రానిక్స్ మన జీవనంలో భాగంగా మారాయన్నారు. సౌర, పవవ విద్యుత్ వినియోగాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని సూచించారు. పవర్ ఎలక్ట్రానిక్స్‌ను నేషనల్ మిషన్‌గా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఈ రంగంలో ఎన్నో సవాళ్లు, పరి మితులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి విభాగాధిపతి ఆచార్య జి.వి శివ క్రిష్ణారావు, సదస్సు సమన్వయకర్తలు ఆచార్య ఎన్.ప్రేమ్‌కుమార్, ఆచార్య సి.హెచ్.వి.వి.ఎస్ భాస్కర రెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు పాల్గొన్నారు.

## డ్రైవర్ లేక తుప్పుపడుతున్న ఐసిడిఎస్ జీపు



కొయ్యూరు : మండల కేంద్రంలో ఐసిడిఎస్ జీపు మూలకు చేరింది. గత ఐదు నెలల క్రితం జీపు డ్రైవర్ పదవీ విరమణ చెందటంతో అప్పటి నుంచి జీపు అలాగే ఉంది. మండల విస్తీర్ణం ఎక్కువ కావడంతో ఏ సెంటర్‌కి, సిడిపిఒ వెళ్లాలన్న ఏదో ఒక ద్విచక్ర వాహనంపై సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు జీపును మరమ్మత్తులు చేయించి డ్రైవర్‌ను నియమిస్తే ఉపయోగపడుతుంది. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి డ్రైవర్‌ను నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**నాగవంశ జిల్లా అధ్యక్షులు బుగత నరసింగరావు ఆధ్వర్యంలో విశాఖజిల్లాలో నాగవంశపు నాయకులు రాష్ట్ర అధ్యక్షులు గాడు అప్పలనాయుడు కలెక్టర్‌ని ప్రవీణ్‌కుమార్‌ని కలిసి బీసీ-డీలో వున్న మా కులంను బీసీ-ఏలోకి మార్చమని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గాడు శ్రీను, రూరల్ అధ్యక్షులు నింగుబోతు జనార్ధన్, జనరల్ సెక్రటరీ వీర్రాజు, గాడు సూరిబాబు, కనకల అప్పలరాజు, వెంకటరావు, బుగత ప్రసాదు తదితర నాయకులు పాల్గొన్నారు.**

## సమకవి సమయం

### 'నీ ప్రేమకై'

నీ ప్రేమకై, పరితపించి పోయానే
నీ అందాన్ని చూసి చూసి
పారిజాత పుష్పమును నేనెరుగలేదు
ఐనా కాని గాని
అలా, ... అలానే ఉంటావే
బాపు గీసిన బొమ్మను నేను చూడలేదు
ఐనా కాని గాని
అలా... అలానే ఉంటావే
రంభా, ఊర్వశీ, మేనక, త్రిలోత్తమ
గాంధర్వ కన్యలను నేను చూడలేదు
ఐనా కాని గాని కాని
అలా... అలానే ఉంటావే.. ॥నీ ప్రేమకై॥
జీవనదులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అడవిలోని అందాలు నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
హిమాలయ శ్రేణులు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఎడారి అందాలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనురుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే... ॥నీ ప్రేమకై॥
సంద్రపు అలలు ఎలా... ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
అమరావతి, ఎల్లోరా, అజంతా శిల్పాలు
ఎలా...ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
పాపి కొండలు అందాలు ఎలా.. ఎలా ఉంటాయో!
నేనెరుగలేదు
ఐనా కాని గాని కాని
అలా, ... అలానే ఉంటావే
ఇన్నిన్ని అందాలు ఏం చేసుకుంటావ్
అన్నన్ని అందాలు చూసి ప్రేమించక ఎలా... ఎలా
ఉండగలనే... ॥నీ ప్రేమకై॥

... కవితా రచన
యల్.సిద్ధు
సెల్ నెం: 7702977293

## పంచాంగం

| మాసం : పుష్య; తిథి :శు॥పాడ్యమి మ.1.03; మూల ఉ.9.26; వ.ఉ.7.38ల 9.24; వ.రా.8.03ల 9.49. | మంగళవారం 19-12-2017 |
|---|---|

**మేషం** : ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. వాహన విషయంలో సంతృప్తి కానవస్తుంది. స్థిరాస్తి క్రయ విక్రయా లకు సంబంధించి ప్రముఖులతో సంప్రదింపులు జరుపుతారు. **వృషభం** : మీ కళత్ర మొండి వైఖరి, కుటుంబీకుల పట్టుదల మనశ్శాంతిని దూరం చేస్తాయి. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం విదేశాలు వెళ్లేందుకు మార్గం సుగమవు తుంది. ఇతరుల ఆంతరంగిక విషయాలలో తలదూర్చకండి. **మిథునం** : ఐరన్, సిమెంట్, కలప రంగాలలో వారికి చికాకులు తప్పవు. స్నేహ పరి చయాలు విస్తరిస్తాయి. **కర్కాటకం** : ఆహార వ్యవహారాలలో మెళుకువ వహించండి. ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు. **సింహం** : మీ ఆదాయానికి మించి ఖర్చులు అధికమవుతాయి. మీ సంతానం చదువుల్లో బాగా రాణిస్తారు. నిర్మాణ పథకాలలో పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. దైవ, పుణ్య, సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. విద్యార్థులు ఉన్నత విద్యల కోసం చేసే యత్నాలు అనుకూలిస్తాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి. **తుల** : కందులు, ఎండు మిర్చి, స్టాకిస్టులు, వ్యాపారస్తులు సంతృప్తి కానవస్తుంది. రాజకీయాల్లో వారికి తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. **వృశ్చికం** : కుటుంబీకుల నుంచి సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది. ఫ్యాన్సీ, సుగంధ ద్రవ్య, రసాయన వ్యాపార స్తులకు లాభదాయకం. **ధనుస్సు** : స్త్రీలకు నూతన వ్యక్తుల పరి చయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది.ఊహించని ఖర్చులు వల్ల స్వల్ప ఇబ్బం దులు తప్పవు. విద్యార్థులకు అతి ఉత్సాహం వల్ల సమస్యలు తలెత్తుతాయి. **మకరం** : ఉపాధ్యాయులకు ఒక సమాచారం ఆసక్తి కలిగి స్తుంది. ఖర్చులు అధిక మవు తాయి. **కుంభం** : చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. ప్రముఖులను కలుసుకొని బహుతమతులు అంద జేస్తారు. రావలసిన డబ్బు చేతికి అందడం వల్ల ఆర్థిక ఇబ్బంది అంటూ ఉండదు. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. **మీనం** : ఆర్థిక విషయాల్లో ఒకడుగు ముందుకు వేస్తారు. కాంట్రాక్టర్లకు అధికారులతో అవగాహన కుదరదు.కొంత మంది మీ సహాయం పొంది మ్మల్ని తక్కువ అంచనా వేయటం వల్ల ఆందోళనకకు గురవుతారు.

# చందన రూపుడు... సింహాచలేశుడు

సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ న ృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కె ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కెశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూవ్కెన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం.



మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

### ఏపీ ట్రాన్స్‌కోలో
# మైక్యూర్ ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం : గాజువాకలో, ఓఎంసి సర్కిల్లో ఉన్న ఏపీ ట్రాన్స్‌కోలో మైక్యూర్ హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం నిర్వహిం చారు. మైక్యూర్ హాస్పిటల్ ఏపీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్‌తో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మైక్యూర్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సూపర్‌టెండింగ్ ఇంజనీర్ ఎస్.వి.ఆర్. కృష్ణ మోహన్, డివిషనల్ ఇంజనీర్ ఎస్. శివరామ కృష్ణ, డివిషనల్ ఇంజనీర్ సిహెచ్.వర్రప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్య బృందం 105 మందికి పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరంలో అడిషనల్జనరల్ సెక్రటరీ జి.వి. శేఖర్, రీజినల్ ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు మరియు రీజినల్సెక్రటరీ ఎం. వాసుదేవ్ రావు, ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు. మైక్యూర్ వైద్య బృందం ఎపి ట్రాన్స్కో ప్రముఖులకు మరియు సిబ్బందికిఎలెక్ట్రోకార్డియోగ్రాఫీ(ఈసిజి), షుగర్, బీపీ, పొడువు మరియు బరువు పరీక్షలు నిర్వహించారు.

మైక్యూర్ వైద్య బృందం మెరుగైన ఆరోగ్య విషయంలో సలహాలు, సూచనలు అందించారు. ఎస్.వి.ఆర్. కృష్ణ మోహన్ మాట్లాడుతూ మైక్యూర్ హాస్పిటల్ వారికీ అభినందనలు తెలిపారు.

# టీడీపీ కార్యాలయంలో సమన్వయ కమిటీ సమావేశం



భీమునిపట్నం: భీములీలో స్థానిక మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశములో మాజీ మంత్రి ఆర్ .ఎస్.డి.పి.ఎ.ఎన్.రాజు, భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కా విజయబాబు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ.నాగభూషణరావు, హాజరు అయ్యారు ఈ సమావేశం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పూర్తి చేయాలని,మండల వార్డు స్థాయి లో అనుబంధ సంఘాలను,మరియు భీమిలి,తగరపువలస డివిజన్ కార్యవర్గము ప్రకటన, జనవరి రెండు న జరగబోవు జన్మభూమి కార్యక్రమాలను విజయవంతం చెయాలని ,ఓటర్ల జాబితాలో తొలగించబడిన ఓటర్ల పేరులు తిరిగి నమోదు చేయాలని, నియోజకవర్గ ము లో వున్న సమస్యల గురించి చర్చించారు ఈ కార్యక్రమం భీమిలి ఆనంద పురం, ఎం.పి.పి.యరబాల.క్రిష్ణవేణి, సి.హెచ్. వరలక్ష్మి,జిల్లా రూరల్ టి.డి.పి.మహిళా అధ్యక్షురాలు కురిమిన.లీలావతి , జెడ్పీటీసీ లు ఎస్.అప్పారావు,దామోదరరావు గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మణిశంకర్ నాయుడు, భీమిలి ,పద్మనాభం మండల టి.డి.పి.అద్యక్షులు డి.ఏ.ఎన్.రాజు,కె.నగేష్,భీమిలి, తగరపువలస టౌన్ టి.డి.పి.అద్యక్షులు గంటా. నూకరాజు, కొప్పల రమేష్. లో మాజీ ఎం.పి.పి.లు గాడు వెంకటప్పడు, కోరాడ రాజబాబు, గాడు. చిన్ని కుమారి. కొప్పల ప్రభావతి , డి.ఎస్.డి.శైలేందర్ రెడ్డి, యరబాల అనిల్ ప్రసాద్, చిలకా. నరిసింగ రావు, పి.యోగి, గిడుతూరి. శ్రీనువాసరావు, దాసరి వెంకటేష్,జి.పోలిరాజు పాల్గొన్నారు.

# మీకోసం సమస్యల పరిష్కారం

### ఆర్డీవో సూర్యారావు



గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం : సమస్యలు పరిష్కారం కోసం మీ కోసం కార్యక్రమం దోహదపడుతుందని నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి కె.సూర్యారావు అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం మీ కోసంలో ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. భూసంబంధిత సమస్యలు, పింఛన్ రావడం లేదని, భూఅక్రమణలు తదితర విషయాలపై ఫిర్యాదులు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. సమస్యలుంటే మీ కోసంలో ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రకాశరావు పాల్గొన్నారు.

# సౌరవిద్యుత్ పంపుసెట్ తక్షణ మరమ్మత్తుకు కలెక్టర్ ఆదేశం

### గ్రీవెన్స్‌లో రైతు ఆత్మహత్య యత్నంపై జిల్లా కలెక్టర్ స్పందన

విజయనగరం : జియ్యమ్మవలస మండలం బాసంగి గ్రామానికి చెందిన రైతు పోలా రామకృష?కు చెందిన సౌర విద్యుత్ తో పనిచేసే వ్యవసాయ పంపుసెట్ ను తక్షణం మరమ్మత్తు చేసి పునరుద్దరించాలని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు.

పార్వతీ పురం రెవిన్యూ డివిజనల్ అధికారి విద్యుత్ పంపిణీ సంస్థ డి.ఇ.లు తక్షణం ఆ గ్రామానికి వెళ్లి వ్యవసాయ పంపుసెట్ కారణంగా రైతు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించి తనకు నివేదిక అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో...

సోమవారం నిర్వ హించిన వినతుల స్వీకరణ దినం సందర్భంగా రైతు రామకృష్ణ ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించినట్టు పార్వతీపురంలో తెలుసుకున్న కలెక్టర్ తక్షణం అక్కడి నుండి స్పందించి అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

# గుజరాత్‌లో బీజేపీ గెలుపుపై హర్షం



సంబరాలు చేస్తున్న బిజెపి నాయకులు

నాతవరం : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు సాధించడం పట్ల నాతవరంలో బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి మండల మోర్చ అధ్యక్షులు యాగం సత్యకళ, బిజెపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు పేరూరి బుల్లిదొర మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రనిమోదీ సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపించాయన్నారు. దేశం మోదీ హయాంలోనే అభివృద్ధి చెందుతుందన్నారు.

అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జాయింట్ సెక్రటరీ పోలుపర్తి సూరిబాబు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### మల్కాపురం మండలం ఏర్పాటుపై
# పారిశ్రామికప్రాంత వాసులు హర్షం

సింథియా: పశ్చిమ నియోజకవర్గంలోని పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం మండలంగా ఏర్పాటు కాబోతుందన్న కల నెరవేరనున్నడంతో పారిశ్రామిక ప్రాంత జీవీయంసీ 45,46, 47.48,49 వార్డు ప్రజలు సోమవారం హర్షం వ్యక్తం చేసారు. రెవెన్యూపరంగా అనేక ఇబ్బందులు ఏదుర్కోంటున్న పారిశ్రామికప్రాంత వాసులకు మల్కాపురం మండలం ఏర్పాటు వలన రెవెన్యూ ఇబ్బందులు తొలగనున్నాయని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నాయకులు శీరం పైడిరాజు మాట్లాడుతూ రెవెన్యుకి సంబందించిన ప్రతీ చిన్న పనికి నగరంలోని తహాశీల్దార్ కార్యాలయానికి వెళ్ళవలసి వచ్చేదని, దీనివలన ఖర్చుతో పాటు, శ్రమకూడా పడవలసి వచ్చేదని అన్నారు. ఎన్నోఏళ్ళుగా ఈ సమస్యను పరిష్కరిచాలని కోరుతూన్నామని అన్నారు. అయితే ఇప్పటికి స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు చొరవతో సాద్యం అయ్యిందని అన్నారు. ఆయన కృషికి పారిశ్రామిక ప్రాంత ప్రజలతరుపున కృతజ్ఞతలని తెలిపారు.

# ప్రజావాణిలో 64 ధరఖాస్తులు



దేవరాపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 64 ధరఖాస్తులు అందయని ఎంపీడీఓ డి.చంద్రశేఖర్ తెలిపారు .ప్రజల నుంచి వచ్చిన ధరఖాస్తులు వాటి పరిష్కరం కోసం ఆయా శాఖ అధికారులకు సిపార్సు చేస్తామన్నారు. అందులో 60 ధరఖాస్తులు పెన్షన్లకు ,రెండు గృహ నిర్మాణానికి ,మరో రెండు రెవిన్యు శాఖకు సంభందించి ధరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

### రాజయోగిని రతన్ మోహిని దాదిజి ఆశీర్వాదములు తీసుకున్న
# మంత్రి అయ్యన్న దంపతులు




నర్సీపట్నం : రాజస్థాన్‌లోని మౌంట్అబులోని శాంతివన్‌లో రాజయోగిని రతన్ మోహిని రాష్ట్ర రహదారులు, భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు సోమవారం కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. రాజ యోగిని రతన్ మోహిని దాదిజి 98 వయసు కాగా, దైవిక మార్గంలోనికి వచ్చి 84 సంవత్సరాల పైనే అయిందన్నారు. అలాగే మౌంట్అబులోని జైన్ మతానికి చెందిన దిల్‌వారా టెంపును కూడా అయ్యన్న దంపతులు సందర్శించారు.

# సంబరాలలో పారిశ్రామిక ప్రాంత భాజపా శ్రేణులు



గాజువాక: గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లలో జరిగిన ఎన్నికలలో భాజపా అధిక స్థానాలను కైవసం చేసుకొని అధికారం చేపట్టనున్న సంధర్భంగా సోమవారం పారిశ్రామిక ప్రాంత భాజపా శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. గాజువాక ప్రధాన కూడలి వద్ద మిఠాయిలు పంచి హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా గాజువాక భాజపా ప్రతినిధి గోలి శంకరరావు మాట్లాడుతూ గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నికలలో కాంగ్రేస్‌పై భాజపా విజయం సాధించడం ఆనందంగా ఉందని, కాంగ్రేస్ పార్టీ ఎన్ని కుయుక్తులు చేసిన ఓడిపోయిందని విమర్శించారు. ఇది ప్రధాని మోది మార్కు అని అన్నారు. ధేశ ప్రజలు భాజపా పాలననే కోరుతున్నారని, పారదర్శక పాలన అందించడమే భాజపా ధ్యేయమన్నారు. ఇది కాంగ్రేస్ పార్టీ గమనించాలని సూచించారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను ధేశంలో అమలు చేయడం వలనే ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. మిగిలిన రాష్ట్రంలోకూడా జరగనున్న ఎన్నికలలో భాజపా ప్రభుత్వాలే ఏర్పడతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గబ్బాడ రోడ్డంతా ఎక్కువ కాంతినిచ్చే లైట్లు

### డిఎల్‌పిఒ శిరిషారాణిని కోరిన రూరల్ ఎస్సై



డిఎల్‌పిఒతో మాట్లాడుతున్న రూరల్ ఎస్సై

నర్సీపట్నం : గబ్బాడ గ్రామంలోని రోడ్డు మలుపు వంకర ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు పొడవునా సుమారు 30 వరకూ లైట్లు వేయాలని రూరల్ ఎస్సై టి.శ్రీను డిఎల్‌పిఒ శిరీషారాణిని కోరారు. సోమవారం ఈ మేరకు గబ్బాడలో పరిస్థితిని గ్రామంలోని రహదారిపైనే విశదీకరించారు. ఆమె సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దస్తావేజులు ఆందోళన



ధర్నా చేస్తున్న దస్తావేజులు

నర్సీపట్నం : విశాఖపట్నం రూరల్ జిల్లా దస్తావేజుల లేఖర్ల అధ్యక్షులు చిదంబర స్వామి ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం సబ్ రిజిస్టార్ కార్యాలయం ఎదురుగా నిరసన చేశారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆన్లైను దస్తావేజు విధానాన్ని నిరసిస్తూ సోమవారం నర్సీపట్నం దస్తావేజుల లేఖర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా చిదంబరం మాట్లాడుతూ ప్రవేశపెట్టిన ఆన్లైను దస్తావేజుల విధానం వలన తమ ఉపాధి కోల్పోతారని. తక్షణమే ప్రభుత్వం ఈ విధానాన్ని విరమించుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమాలు పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు

# ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతిక విద్యకు పెద్దపీట

### సాంకేతిక విద్య కమిషనర్ ఉదయలక్ష్మి

విశాఖపట్నం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాంకేతిక విద్యకు పెద్దపీట వేస్తున్నట్లు సాంకేతిక విద్య కమిషనరు ఉదయలక్ష్మి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ల విద్యావిధానంపై నిర్వహించిన చర్చా వేదికలో ఆమె మాట్లాడుతూ విద్యాలయాల్లో డిజిటల్ తరగతులను ప్రవేశపెట్టడం ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైతం కంప్యూటర్ విజ్ఞాపనం అందుబాటులోకి తెచ్చామన్నారు. విద్యార్థులకు సంతోషకరమైన, పోటీతత్వం గల విద్యను అందించేందుకు తద్వారా వారు చిన్న చిన్న ఆవిష్కరణ చేసే విధంగా సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం, ఆధునిక పద్ధతులలో బోధన, నిరంతర విద్యుత్ సరఫరా కల్పిస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో అధునాతన సాంకేతిక పద్ధతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ-గవర్నెన్స్ అమలులో, సెంట్రల్ యూనివర్శిటీ, గిరిజన యూనివర్శిటీ మొదలైన విద్యాసంస్థలు నెలకొల్పారని చెప్పారు. రాష్ట్రంలో అన్ని రకాల విద్యల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొఆన్నరు. రాష్ట్రంలో 5వేల పాఠశాలలకు డిజిటల్ తరగతులకు సాంకేతిక సామగ్రిని సరఫరా చేశామన్నారు. ఎపి ఎకనమిక్ బోర్డు అధ్యక్షులు పట్టాభి తమ్మారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మూలంగానే హైదరాబాద్ అభివృద్ధి చెందిందని, అతను ధార్మనికుడైన నాయకుడని కొనియాడారు. ఈ చర్చా కార్యక్రమాన్ని యునెస్కో డైరక్టరు అనంత దురయ్యప్ప సంధాన కర్తగా వ్యవహరించగా మైలా థామస్, కేథరీన్ ఎమాండ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా విధానంలో గందరగోళం

### 8, 9 తరగతి వారికి అవగాహన శాపం

నర్సీపట్నం : విద్యాశాఖ విధానంలో గందరగోళ వాతావరణం 8, 9 తరగతులు వారికి శాపంగా మారింది. అవగాహన లోపం వారికి శాపమైంది. నిన్నటి వరకూ ఎటువంటి ఆదేశాలు ఇవ్వకుండా హఠాత్తుగా ఆబ్జెక్టివ్ టైపు ప్రశ్నాపత్రాలు అసౌకర్యానికి గురయ్యారు. 10వ తరగతికి మరోలా, 9వ తరగతికి ఇంకోలా పరీక్షలు పరీక్షలు నిర్వహించంతో రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏజెన్సీ మండలాల్లో ప్రశ్నాపత్రాలు చేరవేత సమయం కూడా పలు ఇబ్బందులు తెచ్చాయి. ఇకనైనా ప్రభుత్వం పునరాలోచించాలని పిల్లలు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు) పార్క్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

గ్రేటర్ విశాఖ 41వ వార్డు సిద్ధార్థ నగర్‌లో ఉన్న పార్క్‌ను రూ. 10 లక్షలతో ఆధునీకరించారు. ఈ పార్కును ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పిజివిఆర్ నాయుడు (గణబాబ) సోమవారం ప్రారంభించారు. అనంతరం పార్క్‌లో వివిధ ఆట స్థలాలను, వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం సిద్ధార్థ నగర్ గ్రామ ప్రజలతో వాలీబాల్‌ను ఆడి యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపుచేశారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు టిడిపి యువ నాయకుడు కార్తీక్ (కుట్టా), పెంటకోట అజయ్ బాబు, పరశురామిరెడ్డి, లక్ష్మి, రాజు, సుధ, చంటి మరియు 41వ వార్డు టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి.
AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
98487 31118

2018 డైరీలు, క్యాలెండర్లు హోల్‌సేల్
భారతీయ స్టేషనరీ & బుక్ సెంటర్
పూర్ణామార్కెట్ కార్ పార్కింగ్ ఎదురుగా
విశాఖపట్నం 530001
98499 92338, 2561749, 2781865

# ఘనంగా రక్షా హరికృష్ణ వర్ధంతి



యానాం : సీనియర్ మత్స్యకార నాయకుడు మాజీ ఎమ్మెల్యే రక్షా హరికృష్ణ వర్ధంతిని యానాంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్‌లో శిలావిగ్రహానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజిని , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఎ సిరాజ్దిన్, సావిత్రినగర్ ఫిషర్‌మేన్ కోపరిటివ్ సొసైటీ అధ్యక్షుడు కాలాడి శ్రీను, రక్షా శ్రీకాంత్, ఎ నారాద, వివిధ గ్రామాలకుచెందిన మత్స్యకార నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఆ గ్రామాలకు చెందాలి

తాళ్లరేవు : రామన్నపాలెం గ్రామానికి అనుకొని వున్న 25 ఎకరాల ప్రభుత్వ భూములు ఆ గ్రామానికే చెందాలని 13 అగ్నికుల క్షత్రియ పెద్దలు సాంఘిభావం తెలిపారు. రామన్నపాలెంలో అగ్నికుల క్షత్రియ సంఘాల సమావేశం ఓలెటి కన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకుడు కాలాడి జయ నారాయణ మాట్లాడుతూ రామన్నపాలెం గ్రామానికి అనుకొని ఉన్న 25 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని రెవెన్యూ అధికారులు తెలిపారని దీనితో గ్రామస్తులు 2017 ఫిబ్రవరి 17న రూ. 4 లక్షలు ఖర్చుచేసి బాగుచేసుకున్నారన్నారు. తిరిగి వాటిని కొంతమంది వ్యక్తులకు గిరాయితీ భూమలని రెవెన్యూ అధికారలు చెప్పడంతో అనుమానాలకు తావ్విస్తుందన్నారు. 1958 రెవెన్యూ రికార్డుల ప్రకారం పూర్తిస్థాయిలో సర్వేచేసి నిజాలు వెలుగులోకి తీసుకురావాలన్నారు. ఈ భూములకోసం రామన్నపాలెం గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి 13 గ్రామాల అగ్నికుల క్షత్రియ సంఘాలు అండగా ఉంటాయాన్నారు. మండలస్థాయి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే, ఎం.పి., హెూం మంత్రులు కలిసి సమస్యను వివరించేందుకు అగ్నికుల సంఘాల ప్రతినిధులు తీర్మానంచేశారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్‌లు లంకే రాముడు, మైదు హరిబాబు, మల్లాడి భైరవమూర్తి, ఎఎస్‌ఆర్ మూర్తి, అంగాడి మల్లయ్య, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫెన్సనర్స్ డే



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం దేవస్థానం యూనిట్ ఆద్వర్యంలో సంఘ స్థాపిత డి.యస్.నకరా ఫెన్సనర్స్ డే కార్యక్రమం దిగ్విజయంగా ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంనకు సంఘ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, ట్రెజర్ మరియు మిగిలిన సభ్యులు అందరూ ఈ కార్యక్రమంనకు హాజరై జయప్రదం చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిలుగా వి.కాంతారావు, టి.వి.రమణమూర్తి (కొండ బాబు మాష్టారు), పోల్నాటి.గోవిందరావులు పాల్గొని ఈ ఫెన్సనర్ డే కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారు.

## అంబరాన్నంటిన బిజెపి విజయోత్సవ సంబరాలు



అనకాపల్లి : గుజరాత్, హిమచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతాపార్టీ విజయం సాదించిడం పట్ల స్థానిక బిజేపీ నాయకులు సోమవారం సాయంత్రం పట్టణ అధ్యక్షులు కోలపర్తి శ్రీను ఆద్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, స్థానిక నెహ్రుచౌక్ జంక్షన్ వద్ద, బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రి రామకృష్ణ, కోరిబిల్లి సోమునాయుడు, కొణతాల అప్పలరాజు, కోరిబిల్లి కుమార్‌రాజా, అచ్యుతరామారావు, బండారి వెంకటేశ్వరరావు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణదారులపై నివేదిక ఇవ్వాలి

యానాం : పుదుచ్చేరిలోని తటాన్ సావడి నియోజకవర్గంలో రౌడీ షీటర్ సెంథిల్ అక్రమణలో ఉన్న భూములపై బాధ్యతల ఫిర్యాదు మేరకు కేసులు నమోదుచేసి తక్షణ చర్యలు తీసుకోవాలని 10 సంవత్సరాలో భూ ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులపై నివేదిక ఇవ్వాలని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి పోలీసు అధికారులను ఆదేశించారు. విజయలక్ష్మి, రత్నవేలు అనే బాధితులు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఓపెన్ హౌస్‌లో ఇచ్చిన ఫిర్యాదుమేరకు క్షేత్రస్థాయి విచారణకు వెళ్ళిన సమయంలో అనేక అవకతవకలను ఆమె గుర్తించారు. రాజకీయ అండదండలతో కొందరు వ్యక్తులు ఇళ్ళను స్థలాలను, అపార్టుమెంట్లును ఆక్రమించుకొన్నా ఎలాంటి చర్చలు తీసుకోకపోవడంపై ఆశ్చర్యం వ్యక్తంచేశారు. భూ ఆక్రమణలపై రౌడీషీటర్లు వారి అనుచర్లపై కేసులు నమోదుచేయాలని ఆదేశించారు.

## కనకదుర్గమ్మ వారి ఆలయంలో లలితా సహస్ర హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం కొండదిగువన తొలిపాంచాలవద్ద ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో సోమవారం అమావాస్య పర్వదినాన్ని పురష్కరించుకొని లలితా సహస్ర హోమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉదయం 9 గంటలకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం, అమ్మవారికి మూల, మంత్ర జపములు, చండీ సప్తపతి పారాయణములు నిర్వహించి 11 గంటలకు పూర్ణహుతి గావించారు. అనంతరం ఆలయ ఈవో ఎమ్.జితేంద్ర సుగంధ ద్రవ్యములను హోమగుండంలో వేసారు. పూజా కార్యక్రమాలను వేదపండితులు, ప్రదాన అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎసి ఈరంకి. జగన్నాధరావు, ఆలయ సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు శ్రీ కనకదుర్గమ్మ వారి మూలా నక్షత్రము సందర్భంగా కనకదుర్గమ్మ వారి ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించబడును.

## ఘనంగా మురళీ కృష్ణ జన్మదిన వేడుకలు

అనకాపల్లి : జార్జిక్లబ్ అధ్యక్షుడు కొణతాల మురళీ కృష్ణ జన్మదిన వేడుకలు పార్టీలకు అతీతంగా సోమవారం స్థానిక గవరపాలెం సతకంపట్టు వద్ద, అభిమానులు, స్నేహితులు, బంధువులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కొణతాల మురళీకృష్ణకు డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, బుద్ద నాగజగదీష్, మళ్ల సురేంద్ర, వైసీపీ నాయకులు గుడివాడ అమర్‌నాధ్, మందపాటి జానకీరామరాజు, గొర్లి సూరిబాబు, ఆళ్ల నాగేశ్వరరావు, గైపూరి రాజు, ఒమ్మి రామయాదవ్, భీశెట్టి జగన్, అలాగే కనిశెట్టి సురేష్‌బాబు, పీవీరమణ, దాడి కృష్ణ, సూరిశెట్టి నర్సింగరావరు, మద్దాల శ్రీను, సోదర సంక్షేమ సంఘ అధ్యక్షులు కొణతాల పూర్ణచంద్రరావరు, జార్జిక్లబ్ కార్యదర్సి మళ్ల సూరిబాబు, బాబు గ్రూప్ సభ్యులు ఆళ్ల రామచంద్రరావు, ఆళ్ల రామకృష్ణ, కాండ్రేగుల రమేష్, ఆళ్ల శ్రీధర్, కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, రమేష్ ఆర్ట్స్ అధినేత పీలా రమేష్, కొణతాల మురళీ కృష్ణకి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రవాణా శాఖలో వాహనాల వేలం

విశాఖపట్నం : వివిధ తనిఖీలలో స్వాధీనం చేసుకున్న వాహనాలన్ని 27వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వేలం వేసేందుకు నిర్ణయించామని జిల్లా రవాణా శాఖ ఉప రవాణా కమీషనర్ ఎస్ వెంకటేశ్వరరావు పత్రికా ముఖంగా తెలిపారు. గడువు పూర్తయినా నిబంధనల మేరకు అపరాధ రుసుము మరియు పన్నులు చెల్లించకుండా వాహనాలను వదిలివేసిన వారి నుంచి స్పందన లేక పోవడంతో బహిరంగ వేలానికి నిర్ణయించామని తెలియజేశారు.

రవాణా శాఖ నిబంధనల ప్రకారం వేలం వేయబడును, వేలం రోజునకు ముందు సదరు యజమానులు / ఫైనాన్సియర్స్ కట్టవలసిన పన్నులు మరియు అపరాధ రుసుము చెల్లించి వాహనాన్ని తీసుకు వెళ్ళవచ్చని చెప్పార. లేనిచో తదిపరి ఎటువంటి తాఖీదు లేకుండా వాహనాలను వేలం వేయబడును. ఇతర అంశాలన్ని నోటీసు బోర్డులో పరిశీలించుకోవాలన్నారు. సీజుచేసిన వాహనాలను మద్దిలపాలెం, వాల్తేరు, సింహాచలం ఆర్‌టిసి డిపో, గంభీరం మరియు ఆఫీసు డ్రైవింగ్ ట్రాక్ నందు మరియు గాజువాక పాత ఆర్టిఒ ఆఫీసు మరియు మద్దిలపాలెం పోలీస్ అవుట్ పోస్ట్‌లో ఉంచామన్నారు.

వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు నిమిత్తం రూ. 10000 చెల్లించి వేలంపిదప పాట మొత్తం సొమ్ము చెల్లించి వాహనములను మూడు రోజులలో తీసుకొని వెళ్ళనిచో పాటదారుని సొమ్ము ప్రభుత్వానికి జమజేయబడును. మరిన్ని వివరాలకు రవాణా శాఖ కార్యాలయం, విశాఖపట్నం నందు పనివేళల్లో సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చునన్నారు.

# ఆంధ్రా దిశ-దశ మార్చనున్న గూగుల్ ఎక్స్ కంపెనీతో ఒప్పందం



అనకాపల్లి : అమెరికా దిగ్గజ కంపెనీ గూగుల్ ఎక్స్ కంపెనీతో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ చారిత్రక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోవడంతో ఆంధ్రా రాష్ట్రానికి దిశ- దశను మార్చ నున్నదని ఏపి మల్టీ సర్వీసెస్ కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొణతాల ప్రకాశ్, దొండా రమేష్ హర్షం వ్యక్తం చేశారు. నూకాంబిక అమ్మవారి గుడి సమీపంలో ఉన్న కేబుల్ ఆపరేటర్ల సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిజిటల్ ఇండియాలో భాగంగా రాష్ట్రంలో ఫైబర్‌గిడ్ పథకాన్ని ప్రవేశపెట్టి ఇంటింటికి నేరుగా ఇంటర్‌నెట్, కేబుల్‌టివి, ల్యాండ్‌ఫోన్ (ట్రిపుల్ ప్లే) సర్వీసును కేబుల్ ఆపరేటర్ల ద్వారా నేరుగా అందించడం జరుగుతుందని, ఈ ఫైబరుగిడ్ పథకం ద్వారా ప్రతి కుంటుంబానికి నెలకు సుమారు ఐదు వందలు రూపాయలు ఆదా అవుతుందన్నారు. నూతన ఒప్పందం వల్ల రాష్ట్రంలో వెనుకబడిన, మారుమూల ప్రాంతాలతో పాటు ముఖ్యముగా టెక్నాలజికి దూరంగా ఉన్న ఏజెన్సీ వంటి ప్రాంతాలలో ఉన్న గిరిజన తండాలలో ( ఎఫ్‌ఎస్‌ఓసి) ఫ్రీ స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ అనే ఈ నూతన టెక్నాలజిని వినియోగించి ఆపరేటర్ల ద్వారా ట్రిపుల్ ప్లే సర్వీసును అవాంతరాలు లేకుండా, నిరంతరం సర్వీసును అందించడానికి ఆపరేటర్లకు సులభతరం కానుందన్నారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, అతిచౌకైన, అత్యంత వేగవంతమైన ట్రినుల్ ప్లే సర్వీసును రాష్ట్రంలో ఉన్న 1.5 కోట్ల గృహాలకు, 1.3 లక్షల పరిశ్రమ, వ్యాపారులకు, 12918 వేల గ్రామపంచాయితీలకు, 60 వేల పాఠశాలలకు, 10 వేలు ప్రభుత్వ కార్యాలయాలకు, 96 మున్సిపాలిటీలకు, 14 కార్పోరేషన్‌లకు, 6 వేల ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకుతో పాటు అనేక వర్గాలకు ఫైబర్‌గిడ్, గూగుల్ ఎక్స్ భాగస్వామ్యంతో అనునిత్యం లబ్దిచేకూరుతుందన్నారు. రాష్ట్రంలో ఏ పథకానికి సాధ్యం కాని అన్ని వర్గాల ప్రజలకు నిరంతరం ప్రత్యక్షముగా ఉపయోగపడే ఈ పథకం ప్రభుత్వం లక్ష్యం మేరకు విజయవంతం కావాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి ఈ పథకంలో అందించు సెట్‌టాప్ బాక్సులను ఉచితంగా ప్రజలకు అందించాలని, 18 శాతం ఉన్న జిఎస్‌టి పన్నును 5 శాతానికి తగ్గించడం, వేలాది మంది కేబుల్ ఆపరేటర్లు ఉపాధిపొందుతున్నారని దీంతో కేబుల్ కార్పోరేషన్ ఏర్పాటు తక్షణమే చేయాలని, నెట్ ప్యాజెజీలు రేట్లను పేద ప్రజలకు అందుబాటులో ఉండే విదముగా మార్చాలని వారు కోరారు. ఈ సందర్భముగా ముందుచూపుతో వ్యవహరించి చరిత్రలో నిలిచిపోవు ఒప్పందం కుదుర్చుకున్న ఐటి మంత్రి నారా లోకేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలియో ఫౌండ్‌కు విద్యార్థులు విరాళాలు




యానాం : వివిధ పాఠశాలలనుండి విద్యార్థులు సేకరించిన లక్షా యాభైవేలు విరాళాలను పోలియో ఫౌండ్‌కు రోటరీక్లబ్ ఆఫ్ ఫ్రెంచి యానాం ద్వారా అందచేశారు. స్థానిక జివిఎస్ రెసిడెన్సి సమావేశపు హాలులో జరిగిన రోటరీ క్లబ్ సమావేశంలో పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు చేతులమీదుగా ఈ విరాళాలను అందచేశారు. నల్లం రెసిడెన్షియల్ కాన్‌సెప్ట్ హైస్కూల్ రూ. 20 వేలు, శ్రీసాయి విద్యానికేతన్ హైస్కూల్ రూ. 20 వేలు, శారదా విద్యానికేతన్ హైస్కూల్ రూ. 27వేల 400, రవీ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల రూ. 20 వేలు, నారాయణా హైస్కూల్ రూ. 20 వేలు, డ్రీమ్స్ ఫౌండేషన్ హైస్కూల్ రూ. 10,600, శ్రీవిద్యాలయ స్కూల్ రూ. 20 వేలు, చొప్పున విద్యార్థులు సేకరించిన విరాళాలను రోటరీ క్లబ్ ద్వారా అందచేయడానికి కృషిచేసిన విద్యార్థులకు మంత్రి మల్లాడి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవరుచుకోవడం శుభపరిణామన్నారు. ప్రతిఒక్కరూ ఆ దిశగా సేవలను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ గవర్నర్ డాక్టర్ ఎస్‌విఎస్ రావు, యానాం రోటరీ క్లబ్ అభ్యక్షులు గాజుల శ్రీబ్రహ్మానందం (బాబి), కార్యదర్శి బళ్లా సత్యకుమార్, రోటరీ క్లబ్ సబ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్తను వేయవద్దు



భీమునిపట్నం : భీమునిపట్నం జోనల్ ఏరియా గంటస్తంభం ప్రాంతము కమర్షియల్ ఏరియాలో భీమిలి జోనల్ కమిషనర్ బి,.సన్యాసినాయుడు సందర్శించారు. భీమిలి జోన్ పారిశుద్ధ్య విబాగంలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో వున్నందున షాపుల్లో నుండి వచ్చే చేత్తను రోడ్లపైన కాలువల్లో వేయవద్దని మునిసిపల్ కార్మికులకు గాని పారిశుద్ధ్య వాహనంకు గాని ఇవ్వాలని కోరారు. ఇందులో సానిటేషన్ సిబ్బంది శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు లారీలను ఆపాలని అధికార్లకు వినతి




పరవాడ : పరవాడ మండలములో బొగ్గు లారీల దందా నుండి ప్రజలను రక్షించాలని, అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బొగ్గులారీలను వెంటనే అపాలని పరవాడ మండల అఖిల పక్షనేతలు సోమవారము మండల తహశీల్ధారుకు, మండల అభివృద్ధి అధికారికి మరియు పోలీసుఅదికార్లుకు వేరువేరుగా వినతిపత్రాలు అందజేసారు. అనంతరము అఖిలపక్ష నాయకులు మాట్లడుతూ మండలములో అధికార్లు స్పందించి ఈ బొగ్గు లారీలను నిలుపుదల చేయాలనీ లేనిపక్షంలో ప్రజలే అపవల్సివస్తుందని అన్నారు. ప్రతిరోజు వందలాది లారీలు విపరీతమైన భారీలోడుతో వెళ్ళడంతో మండలంలోని ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందన్నారు. రోడ్లుపాడై నిత్యం ప్రమాదాలు జరుగుచున్నాయన్నారు. ఇటీవల అందోళన నేపద్యంలో తూ.తూ మంత్రంగా చేస్తున్న చర్యలు పనికిరావని, శాశ్వతంగా లారీలను ఈ రోడ్డుమార్గం కాకుండా ప్రత్నమాయ మార్గాలు చూసుకొని మళ్ళించు కోవాలని అఖిలపక్ష నేతలు డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైల శ్రీనువాసురావు, పరవాడ సర్పంచ్ చుక్కరాము నాయుడు, జనసేన సేవాదళ్ సభ్యులు మోటూ రు సన్యాశి నాయుడు, బొగ్గులారీల బాదితుల కమిటి కన్వీనర్ మాణిక్యం, కెయస్ ఎరామయ్య నాయుడు, వైసిపి నాయకులు పైల హరేష్, వెన్నెల సన్యాశిరావు, అర్ ఇసియస్ మాజి చైర్మన్ చల్లా కనకారావు, సిఐటియు నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, సిపిఎమ్ నాయకులు వి.వి.శ్రీనువాసురావు తథితర్లు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా ఉత్సాహంగా విలేఖరుల వనసమారాధన

అనకాపల్లి ః ప్రముఖ పర్యాటకకేంద్రం అయిన బొజ్జన్నకొండ వద్ద గ్రేటర్ అనకాపల్లి జర్నలిస్టుల అసోషియోషన్ ఆధ్వర్యంలో వనబోజన కార్యక్రమం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగింది. ముఖ్యఅతిధిలుగా గ్రేటర్ విశాఖ ఎపియుడబ్ల్యూజె అధ్యక్షులుగా రావులపల్లి రామచంద్రరావు , 6టివి జిల్లా కోఆర్డినేటర్ శ్రీరాములు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విలేకర్ల వృత్తి కత్తిమీద సాములాంటిదని ఎన్ని పనివొత్తిడులు ఉన్నా ఏడాదికొక పర్యాయం విలేకర్లు కుటుంబాలతో విహరయాత్రలకు వెల్లడం ఏంతో సంతోషదాయకం అన్నారు. విలేకరులందరికి ఉపకార వేతనాలు ఇల్ల స్థలాలు సాదించుకునేందుకు అందరు కలిసికట్టుగా ఒక తాటిపై నడవాలన్నారు. పురాతన బౌద్ధ ప్రాంతంగా ప్రసిద్ధి పొందిన లింగాల కొండ, బౌద్ధ క్షేత్రాలను మహిళలు, పిల్లలు సందర్శించారు. ఆట పాటలతో సంతోషంగా విహరయాత్రలో కుంటుంబాలతో పాల్గొన్నారు.

అనంతరం విలేకరులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ అనకాపల్లి జర్నలిస్టుల అసోషియెషన్ అధ్యక్ష కార్యదర్శిలు దాడి వెంకట్రావ్, చాంగంటి సర్వారావు (లవ్వ) సీనియర్ పాత్రికేయులు వెలగారమణ, మాదేటి కన్న అప్పారావు, వెంపలి ప్రసాద్, పి. జగన్నాధ రావు, దాడి కృష్ణ, శేషుబాబు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి గెలుపు చారిత్రక విజయం

## • ఒకే రాష్ట్రంలో ఆరోసారి అధికారంలోకి.. • అభివృద్ధిని చూసే ప్రజలు పట్టంకట్టారు



భారీ ర్యాలీని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులు



బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, తదితరులు

విశాఖపట్నం : గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సందర్భాన్ని పురస్కరించుకొని బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. సాయంత్రం 3:30 గంటలకు నగర అధ్యక్షులు వి. నాగేంద్ర ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి మిఠాయిలు పంచి బైక్ ర్యాలీ నిర్వహించారు.

బీజేపీ శాసన సభ నేత విష్ణు కుమార్ రాజు, ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలతో నిర్వహించిన ఈ ర్యాలీ బీజేపీ నగర కార్యాలయం నుండి సిరిపురం మీదుగా 7 హిల్స్ హాస్పిటల్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, గురుద్వారా జంక్షన్, ఎంవీపీ డబల్ రోడ్డు మరియు బీచ్ రోడ్ మీదుగా తిరిగి బీజేపీ నగర కార్యాలయం వద్ద ముగిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్‌రాజు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయం నరేంద్ర మోడీ సుపరిపాలన పట్ల మరియు వివిధ వర్గాల ప్రజలకు చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ప్రజలు ఇచ్చిన మద్దతకు నిదర్శనంగా పేర్కొన్నారు.

ఎమ్మెల్సీ పివిఎన్.మాధవ్ మాట్లాడుతూ ఈ గెలుపుతో దేశం ఇంకొక అడుగు ముందుకు వేసిందని పేర్కొన్నారు. దేశ ప్రధాని చేపట్టిన అభ్యుదయ సంస్కరణలే బిజెపి గెలుపునకు మూలకారణమన్నారు.

నగర అధ్యక్షుడు వి.నాగేంద్ర మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక అయిన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు రాహుల్ గాంధీకు గుజరాత్ మరియు హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు భారతీయ జనతా పార్టీ ఇచ్చిన బహుమతిగా అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చొక్కాకుల వెంకటరావు, ఎస్‌విఎస్. ప్రకాష్‌రెడ్డి, నరేంద్ర ప్రకాష్, సుబ్బిరామి రెడ్డి, కాశీ విశ్వనాధ్ రాజు, రత్న కుమారి, రాజకుమారి, నగర పదాధికారుల, వివిధ మోర్చా అధ్యక్షులు, బీజేపీ అసెంబ్లీ కన్వెనర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఈ గెలుపు 2019కి రిఫరెండం



భాజపా సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ పివి చలపతిరావు నివాసంలో గెలుపు సంబరాలు జరుపుకుంటున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కాకుల వెంకటరావు ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ తదితరులు

భారత ప్రధాని నరేంద్రమోదీ ఇటీల దేశాభివృద్ధికి ప్రవేశ పెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలే బిజెపి విజయానికి మూల కారణమని, దేశంలో ఉన్న ప్రతీ ఒక్కరూ బిజెపి పార్టీని విశ్వసిస్తున్నాయని ఏపీ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చొక్కాకుల వెంకట రావు తెలియజేశారు. సోమవారం వెలువడిన గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలలో బిజెపి ప్రభంజనాన్ని ఆనందిస్తూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ నివాసానికి చేరుకుని మిఠాయిలు పంచుకుని ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా పివిఎన్ మాధవ్ తండ్రి, సీనియర్ బిజెపి నాయకుడు, సమైక్య రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ పి.వి. చలపతిరావుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆశీర్వచనాన్ని చొక్కాకుల అందుకున్నారు. అనంతరం చొక్కాకుల మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాలు 2019 ఎన్నికలకు రిఫరెండం అని సూచించారు. ఒకే రాష్ట్రంలో ఒకే పార్టీ ఆరు దఫాలుగా అధికారం సాగించడం నిజంగా ప్రజల అభిమానమేనని పేర్కొన్నారు. ఇది ప్రజలకు బిజెపిపై గల నమ్మకాన్ని తెలియజేస్తోందన్నారు. ఇదేస్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్‌లో కూడా బిజెపి పార్టీ అభివృద్ధికి మనందరం ఏకతాటిపై సమన్వయంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, దక్షిణామూర్తి, చొక్కాకుల రామకృష్ణ, పరశురామరాజు, బి. రవికుమార్ మరియు భాజపా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# లంకతో వన్డే సిరీస్ రోహిత్‌కి బాగా కలిసొచ్చింది..!



న్యూఢిల్లీ : శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్ తర్వాత తన వివాహం కోసం విరాట్ కోహ్లీ సెలవు తీసుకోవడంతో వన్డే, టీ-20 సిరీస్‌లకు టీం ఇండియా కెప్టెన్‌గా రోహిత్ శర్మ బాధ్యతలు చేపట్టాడు. కాగా వన్డే సిరీస్ తొలి మ్యాచ్‌లో భారత జట్టు ఘోరంగా విఫలమైనా.. ఆ తర్వాత మ్యాచ్‌లో మాత్రం అద్భుత ప్రదర్శన కనబరిచింది. మూడో వన్డేలోనూ అదేస్థాయిలో రెచ్చిపోయి వరుసగా ఎనిమిది వన్డే సిరీస్‌లు గెలిచిన జట్టుగా రికార్డు సృష్టించింది. ఇదంతా ఒకెత్తైతే.. ఈ వన్డే సిరీస్ కెప్టెన్‌గా రోహిత్‌కి మాత్రం బాగా కలిసొచ్చినట్టే కనిపిస్తోంది. ఈ సిరీస్ విజయంతో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తొలి సిరీస్‌ను గెలిచిపించిన భారత కెప్టెన్ల జాబితాలో రోహిత్ చేరిపోయాడు. కాగా రెండో వన్డేలో డబుల్ సెంచరీ చేసిన రోహిత్ వన్డే చరిత్రలోనే మూడు డబుల్ సెంచరీలు చేసిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు.

దీనితో పాటు కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన రెండో మ్యాచ్‌లో సెంచరీ చేసిన భారత ఆటగాడిగా.. అత్యధిక సిక్సులు బాదిన భారత ఆటగాడిగా.. ఇలా చాలా రికార్డులను రోహిత్ తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా 800 పాయింట్లు దాటిన రోహిత్ రెండు స్థానాలు ఎగబాకి ఐదో ర్యాంకులో స్థిరపడ్డాడు. రోహిత్‌తో పాటు ఆడిన మరో ఓపెనర్ శిఖర్ ధావన్ ర్యాంకు మెరుగుపరుచుకొని 14 ర్యాంకు కైవసం చేసుకున్నాడు.

# ఎన్నికల ఫలితాలతో కన్ఫ్యూజ్ అయ్యా



హైదరాబాద్ : గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడు తున్నాయి. తొలుత రెండుచోట్లా కాంగ్రెస్, భాజపా పోటాపోటీగా ఉన్నాయి. అయితే క్రమంగా భాజపా బలం పుంజుకుని రెండు రాష్ట్రాల్లోనూ అధికారం చేపట్టే దిశగా పయనిస్తోంది. అయితే ఈ ఎన్నికల ఫలితాలు తనను గందరగోళానికి గురిచేస్తున్నాయని అంటున్నారు తెలంగాణ మంత్రి కేటీఆర్. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై ఒక్కో ఛానెల్ ఒక్కో విధంగా ఆధిక్యం చూపుతూ కన్ఫ్యూజ్ చేస్తున్నాయి. వారి అభిప్రాయాలు, ఇతర విషయాలను నేను అర్థం చేసుకోగలను. అయితే నిజాలు, సంఖ్యలు ఎలా మారతాయి అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కేటీఆర్ ట్వీట్‌పై కొందరు నెటిజన్లు సరదాగా స్పందించారు. కొందరు టీవీ స్విచ్ఛాఫ్ చేసుకోమని సలహా ఇస్తే.. మరికొందరు ఛానెళ్లను ఫాలో కావొద్దని సూచించారు. కేవలం ఎన్నికల సంఘం ఫలితాలను ఫాలో అయితే కన్ఫ్యూజ్ అయ్యే అవకాశం ఉండ్డి మరికొందరు నెటిజన్లు సలహా ఇచ్చారు.

## తిరుమలలో టైం స్లాట్ సర్వదర్శనానికి శ్రీకారం

**ఆరు రోజులపాటు ప్రయోగాత్మక పరిశీలన**

**మార్చి నుంచి పకడ్బందీగా అమలు**

తిరుమల: శ్రీవారి టైంస్లాట్ సర్వదర్శనానికి సోమవారం నుంచి టీటీడీ అధికారులు శ్రీకారం చుట్టారు. కేంద్రీయ విచారణ కార్యాలయంలో ఉదయం 6 గంటలకు తిరుమల జేఈవో కేఎస్ శ్రీనివాసరాజు కౌంటర్లకు పూజ చేసి టికెట్ల జారీ ప్రక్రియను ప్రారంభించారు. తమిళనాడు తంజావూరుకు చెందిన శకుంతలరామన్ ఆధార్‌కార్డు ఆధారంగా తొలి టికెట్టు పొందారు. 24 గంటల వ్యవధిలో ఖాళీగా ఉన్న టైంస్లాట్లలో ఎంపిక చేసుకున్న సమయాన్నిబట్టి భక్తులు టికెట్లను పొందే సౌకర్యాన్ని టీటీడీ కల్పించింది. టికెట్లు పొందిన భక్తులను దివ్యదర్శనం కాంప్లెక్స్ నుండి అనుమతిస్తారు. టికెట్లను స్కానింగ్ చేసిన తర్వాత ఒక్కో భక్తుడికి రూ.10ల లడ్డూలు రెండు, రూ.25ల లడ్డూలు మరో రెండు అందజేస్తారు. కాంప్లెక్స్‌లోకి వెళ్లిన భక్తులకు రెండు గంటల్లోపే శ్రీవారి దర్శనం కల్పించే ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం 14 ప్రాంతాల్లో 117 కౌంటర్లు ఏర్పాటు చేశబుఎమని, మార్చి నుంచి తిరుపతిలోనూ కౌంటర్లు ఏర్పాటు చేస్తామని జేఈవో వెల్లడించారు. ఆరు రోజులపాటు ప్రయోగాత్మకంగా పరిశీలించి లోటుపాట్లు సవరిస్తామన్నారు. కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్‌వో ఎ.రవికృష్ణ, ఎస్ఈ రామచంద్రారెడ్డి, ఐటీ అధికారి శేషారెడ్డి, పీఆర్‌వో రవి, డాలర్ శేషాద్రి పాల్గొన్నరు. కాగా, సర్వ దర్శనం స్లాట్ విధానం ద్వారా సోమవారం 18 వేలకుగాను 12 వేల టోకెన్లు జారీ చేశారు. మంగళవారం 20 వేలు మంజూరు చేయనున్నారు.

1 NATION TAX MARKET GST

వస్తు మరియు సేవల పన్ను

పన్ను చెల్లింపుదారులారా గమనించండి!

ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కొరకు
ఫారం టిఆర్ఎఎన్-1
పూరించుటకు గడువు తేది
27 డిసెంబరు, 2017

గడువు తేది వరకు నిరీక్షించకండి. ఇపుడే ఫైలు చేయండి

- సిజిఎస్‌టి/ఎస్‌జిఎస్‌టి చట్టపు సెక్షను 140 ప్రస్తుతమున్న పన్ను చెల్లింపుదారుల ఇన్‌పుట్ ట్యాక్సు క్రెడిట్ మార్పును కల్పిస్తుంది.
- పన్ను చెల్లింపుదారుడు ఫారం టిఆర్ఎఎన్-1ను ఫైలు చేసి జిఎస్‌టికు ముందు ఆఖరి రాబడిలో వెల్లడించిన ఇన్‌పుట్ ట్యాక్సు క్రెడిట్ యొకక ముగింపు బ్యాలెన్స్ ప్రాతిపదికన ఇన్‌పుట్ ట్యాక్సు క్రెడిట్ పొందగలరు.
- జిఎస్‌టి చట్టం ఫారం టిఆర్ఎఎన్-1ను మార్చుకునేందుకు ఒక అవకాశం కల్పిస్తుంది. దీని కొరకు గడువు తేది 27 డిసెంబరు, 2017
- లావాదేవీ క్రెడిట్‌ను పొరపాటుగా క్లెయిమ్ చేసిన పన్ను చెల్లింపుదారులు 27 డిసెంబరు, 2017 లోగా ఫారం టిఆర్ఎఎన్-1ను మార్పు చేసుకునే అవకాశము పొందగలరు.
- మార్పులో కేవలం సరియైన మరియు విశ్వసనీయ క్రెడిట్‌ను పొందేలా చూసుకోండి.
- ఏదేని వైఫల్యమున్నచో గుర్తించబడిన యూనిట్లపై పన్ను పాలనా యంత్రాంగము ఆడిట్ మరియు చర్యలకు పూనుకోవచ్చు.

జిఎస్‌టి - ఒక మంచి & సులభ పన్ను

కేంద్ర ఎక్సైజు మరియు కస్టమ్స్ బోర్డు &
రాష్ట్రములు/కేంద్రపాలిత ప్రాంతముల వాణిజ్య పన్నుల విభాగము
www.cbec.gov.in, www.cbec-gst.gov.in

davp 15502/13/0281/1718

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# చిత్రభాను

# మెగా 'మనసు'







సినిమా అనేది ఓ రంగుల కల.. ఓ సామాన్యుడి వాస్తవ జీవితానికి అది వేల మైళ్ల దూరం. అందుకునే ప్రయత్నంలో ఎన్నో అవాంతరాలు. తీరా అందుకున్నా.. అక్కడ నిలదొక్కుకోవడం అతిపెద్ద సవాల్. ఒక్కోసారి అవకాశాలు బాగానే ఉన్నా.. ఆర్థికంగా పెద్దగా ఎదుగూ బొదుగూ ఉండకపోవచ్చు. ఇండస్ట్రీలో ఆర్థికంగా ఎదగలేక.. లేక ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ తెలియక చితికిపోయిన నటులు ఎంతోమంది తారసపడుతారు. మరికొందరి జీవితాలు మాత్రం అనుకోని విషాదాల కారణంగా చితికిపోతుంటాయి.

ఇందులో తిరిగి గాడినపడేవారు కొందరైతే.. నిస్సహాయంగా తమను ఆదుకునేవారి కోసం ఎదురుచూసేవారు మరికొందరు. అలా సహాయం కోసం ఎదురుచూసేవాళ్లకు ఆపన్న హస్తం అందించడం నిజంగా అభినందనీయమే. తెలుగు సినీ పరిశ్రమలో తమదైన హాస్యంతో మెప్పించినవారు పొట్టి వీరయ్య, గుండు హనుమంతరావు. ఎక్కడా అసభ్యతకు తావులేని కామెడీతో గుండు హనుమంతరావు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. కానీ ఆయన్ను మాత్రం విషాదమే ఎక్కిరించింది. కిడ్నీ సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ప్రస్తుతం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మెగాస్టార్ చిరంజీవి తన వంతు సహాయంగా పొట్టి వీరయ్య, గుండు హనుమంతరావులకు చెరో రూ.2లక్షలు ఆర్థిక సహాయం అందించారు. శివాజీరాజాను పిలిచిన చిరంజీవి: పొట్టి వీరయ్య, గుండు హనుమంతరావులకు చెక్ అందజేసిన సందర్భంగా మా అధ్యక్షుడు శివాజీ రాజా మీడియాతో మాట్లాడారు. 'మెగాస్టార్ చిరంజీవి గారు ఫోన్ చేసి అర్జెంట్‌గా ఇంటికిరా అన్నారు. వెంటనే శ్రీరామ్, నేను వెళ్లాము. గుండు హనుమంతురావు, పొట్టి వీరయ్య కష్టాల్లో ఉన్నట్లున్నారు. వెంటనే వాళ్లిద్దరికీ చెరో రెండు లక్షలు ఇవ్వాలని చెక్కులు ఇచ్చారు.' అని చెప్పారు. హ్యాట్సాఫ్ టు చిరంజీవి: 'గుండు హనుమంతరావు ఆసుపత్రిలో ఉండగా అక్కడికే వెళ్లి చెక్ అందజేశాం. ఆయన బెడ్ మీద నుంచే చిరంజీవిగారితో ఫోన్‌లో మాట్లాడారు. చిరంజీవి గారు చాలా సంతోషించారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. ఎవరు కష్టాల్లో ఉన్నా నా కొచ్చి చెప్పు. సహాయం చేద్దాం' అని భరోసా ఇచ్చినట్లు శివాజీ రాజా తెలిపారు. ఒక నటుడిగా చిరంజీవి చేసిన సహాయానికి సంతోషిస్తున్నానని అన్నారు. చిరంజీవికి హ్యాట్సాఫ్ చెప్పారు. గుండు హనుమంతరావు 'దీన స్థితి': నిజానికి గుండు హనుమంతరావు ఆర్థిక పరిస్థితి గురించి ఎవరికీ పెద్దగా తెలియదు. ఇటీవల అలీ నిర్వహించే ఓ టీవి చానెల్ రియాలిటీ 'షో'లో పాల్గొన్న తర్వాతే ఆయన దీన స్థితి అందరికీ తెలిసింది. పాతికేళ్ల కెరీర్ లో కోట్లు పోగొట్టుకున్నట్లు ఆ 'షో' లో ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. భార్య చనిపోవడంతో మరింత కుంగిపోయినట్లు, ఉన్న డబ్బంతా విదేశాల్లో కొడుకు చదువుకే వెచ్చించినట్లు చెప్పారు. ఓవైపు భార్య చనిపోయిన విషాదం వెంటాడుతుంటే.. అదే సమయంలో తన రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయన్న సంగతి తెలిశాయన్నారు. వైద్యానికి చేతిలో డబ్బు లేకపోయినా.. ఎప్పుడూ ఎవరితో తన పరిస్థితి గురించి చెప్పుకోలేకపోయానని అన్నారు. తన ఆరోగ్యం బాగా లేకపోవడంతో కొడుకు సైతం విదేశాల్లో ఉద్యోగం మానుకుని తన వద్దకే వచ్చినట్లు చెప్పుకొచ్చాడు.

యమలీల లాంటి సినిమాలో ఒకప్పుడు తన తోటి నటుడిగా నటించిన గుండు హనుమంతరావు.. ఇంతటి దీన స్థితిలో ఉన్నాడని తెలుసుకుని అలీ చలించిపోయారు. గుండు హనుమంతరావు వైద్య ఖర్చులు తాను భరిస్తానని 'షో' లోనే ప్రామిస్ చేశారు. ఆ షో తర్వాతే గుండు హనుమంతరావు ఆర్థిక పరిస్థితి గురించి ఇండస్ట్రీలో చాలామందికి తెలిసింది. ఇదే క్రమంలో మెగాస్టార్ చిరంజీవికి, ఆయన సతీమణి సురేఖకు కూడా గుండు హనుమంతరావు దీన స్థితి గురించి తెలిసి చలించిపోయారు. వాళ్లను ఆదుకోవాలని నిర్ణయించుకుని శివాజీ రాజా ద్వారా చెక్కులు అందజేశారు.

# ప్రకాష్ రాజ్ ఏంది నీ గోల?



ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ కొన్ని రోజులుగా జస్ట్ ఆస్కింగ్ అనే యాష్ ట్యాగ్ తో వార్తల్లో నిలుస్తున్నాడు. ఈ ట్యాగ్ తో ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ట్వీట్స్ అన్నీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని, మోడీని టార్గెట్ చేస్తున్న ఉండటం గమనార్హం. సోమవారం గుజరాత్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రకాష్ రాజ్ మరోసారి ట్విట్టర్‌కు పని పెట్టారు. 'ప్రియమైన ప్రధానమంత్రిగారూ.. విజయం సాధించినందుకు అభినందనలు. కానీ మీరు ఈ ఫలితంతో సంతోషంగా ఉన్నారా? 150 ప్లస్ సీట్లు సాధిస్తామన్నారు కదా.. ఏమైంది? ఒక్కసారి పునరాలోచన చేసుకోండి. సమస్యలు ఎక్కువన్నాయో తెలుసుకోండి. విభిన్న రాజకీయాలు పనిచేయలేదు. గ్రామీణులను పేదలను, రైతులను నిర్లక్ష్యం చేశారు. వారి గొంతు బిగ్గరగా వినిపిస్తోంది.. మీరు వింటున్నారా' అని ప్రకాశ్ రాజ్ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ మీద మండి పడ్డ మధుర శ్రీధర్ రెడ్డి ప్రకాష్ రాజ్ ట్వీట్ నేపథ్యంలో..... టాలీవుడ్ నిర్మాత, దర్శకుడు మధుర శ్రీధర్ రెడ్డి స్పందించారు. ప్రకాష్ రాజ్ తీరుపై మండి పడుతూ ఓ ట్వీట్ చేశారు. ప్రకాష్ రాజ్ ఏంది నీ గోల? ప్రకాష్ రాజ్... అసలు నీ గోల ఏంటో అర్థం కావడం లేదు. నీ అహంకారంతో ఎంతో మంది నిర్మాతలు, డైరెక్టర్లను ఇబ్బంది పెట్టావు కదా. నువ్వు సంతోషంగా ఉన్నావా?' అంటూ మధుర శ్రీధర్ రెడ్డి ఫైర్ అయ్యారు. పబ్లిసిటీ కోసం ట్రై చేయకు కేవలం హెడ్ లైన్లలో నిలవాలని ప్రయత్నించకు. నువ్వు ముందు నిజాయితీగా పని చేయ్. నువ్వు ఒక లీడర్ అనే అభిప్రాయం మాలో కలిగించు, ఆ తర్వాత ఎదుటివారి మీద కామెంట్ చెయ్. నీ వ్యాఖ్యలను మేము సీరియస్ గా తీసుకుంటాం' అంటూ శ్రీధర్ ట్వీట్ చేశారు.



ముద్దుల కొడుకుతో సైఫ్ ఆలీఖాన్, కరీనాకపూర్



# మనోడి క్రేజ్ మామూలుగా లేదు.. అక్కడ కూడా?

ఏదో హిట్ కొట్టామా లేదా అన్నట్లు సాదాసీదా హిట్టు కొట్టడం వేరు.. కొడితే దిమ్మతిరిగేలా హిట్టు కొట్టడం వేరు.. విజయ్ దేవరకొండ ఈ రెండో కోవకు చెందినవాడు. చేసినవి రెండే సినిమాలైనా.. అర్జున్ రెడ్డితో ఒక్క తెలుగు మాత్రమే గాక తమిళ, కన్నడ ఇండస్ట్రీల్లోను తన గురించి చర్చించుకునేలా చేశాడు. అర్జున్ రెడ్డిలో విజయ్ దేవరకొండ నటనకు ఇటు ఇండస్ట్రీ, అటు ఆడియెన్స్ అంతలా ఫిదా అయిపోయారు. తొలినుంచి చివరిదాకా అర్జున్ రెడ్డి పాత్రలో ఏమాత్రం తగ్గని తీవ్రత ప్రేక్షకులను అలా కట్టిపడేసింది. అప్పటిదాకా మూస క్యారెక్టరైజేషన్స్‌ను తెరపై చూసిన తెలుగు జనాలు.. ఆ పాత్రతో థ్రిల్ ఫీల్ అయ్యారు. అర్జున్ రెడ్డితో తనకంటూ ఫ్యాన్ ఫాలోయింగ్ ఏర్పరుచుకున్న విజయ్ దేవరకొండపై ఇప్పుడు పక్క ఇండస్ట్రీ వాళ్లూ ఆసక్తి కనబరుస్తున్నారు.

ఆ కథ కమామీషు ఏంటంటే.. తమిళ సినీ ఇండస్ట్రీ అంటే ప్రయోగాలకు పెట్టింది పేరు. తెలుగుతో పోల్చితే వైవిధ్యమైన సినిమాలకు అక్కడ స్కోప్ ఎక్కువ. కథా, కథనాలతో పాటు నటన పరంగాను కొత్తగా చూపించడానికి వీలుండే సబ్జెక్టు వారు ఎంచుకుంటారు. అర్జున్ రెడ్డిలో వైవిధ్యమైన నటన కనబర్చిన విజయ్ దేవరకొండపై ఇప్పుడు తమిళ ఇండస్ట్రీ కన్ను పడింది. చియాన్ విక్రమ్ హీరోగా ఇరుముగన్(ఇంకొకడు) సినిమా తెరకెక్కించిన ఆనంద్ శంకర్, విజయ్ హీరోగా తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా ప్లాన్ చేస్తున్నారట. ఇప్పటికే విజయ్‌కి స్క్రిప్ట్ కూడా వినిపించారట.

విజయ్ తమిళ్ డెబ్యూ: ప్రస్తుతం పరుశురాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'గీతాగోవిందం' సినిమాతో పాటు షికారు, మహానటి సినిమాలతో విజయ్ బిజీగా ఉన్నాడు. ఈ కమిట్ మెంట్స్ అన్ని పూర్తయ్యాకే ఆనంద్ శంకర్ సినిమా చేసే అవకాశం ఉంది. కాబట్టి వచ్చే ఏడాది సమ్మర్‌లో ఆనంద్ శంకర్-విజయ్ దేవరకొండ కాంబినేషన్‌లో సినిమా మొదలయ్యే అవకాశం ఉంది.

# అజ్ఞాతవాసి ఆడియోకు ఆ ఇద్దరు..



పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ సినిమా అంటే చెప్పలేనంత క్రేజ్. గత చిత్రాలు హిట్టా ఫట్టా అనే తేడా లేకుండా క్రేజ్ ఉంటుంది. సాధారణంగా ఏ హీరోకైనా రెండు సినిమాలు ఫ్లాప్ అయ్యాయంటే వారికి పెద్దగా క్రేజ్ కనిపించదు. కానీ ఫ్లాప్‌లకు, విజయాలకు పవన్ అతీతం. ఇలాంటి పరిస్థితుల్లో పవన్ తాజా చిత్రం అజ్ఞాతవాసి సినిమా రిలీజ్‌కు సిద్ధమవుతున్నది. ఈ చిత్రానికి సంబంధించిన ఆడియో వేడుక మంగళవారం (డిసెంబర్ 19న) హైదరాబాద్ హైటెక్స్‌లో జరగనున్నది. ఈ కార్యక్రమానికి అనూహ్యంగా ఇద్దరు వ్యక్తులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారనే వార్త మీడియాలో వైరల్‌గా మారింది. ఆ ఇద్దరు ఎవరంటే.. గత కొద్దికాలంగా మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ మధ్య రిలేషన్స్ రాజకీయంగా అంతంత మాత్రమే అనే మాట మీడియాలో నానుతున్నది. పవన్, చిరు కలిసి కనిపిస్తున్న సన్నివేశాలు అరుదే. అయితే ఈ మధ్య పవన్ చేపట్టిన రాజకీయ పర్యటనల్లో చిరంజీవి గురించి సానుకూలంగా మాట్లాడటం కొసమెరుపు. దాంతో వారి మధ్య దూరం కొంత తగ్గినట్టే అని వినిపిస్తున్నది. పవన్, ఎన్టీఆర్ కలయిక ఇక మెగా హీరోల ఫంక్షన్లకు నందమూరి హీరోలు వచ్చిన సందర్భాలు అసలే కనిపించవు. కానీ ఈ మధ్య ఎన్టీఆర్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ముహూర్తం షాట్‌కు పవన్ హాజరు కావడం జరిగింది. ఎన్టీఆర్, పవన్ కలయిక విషయంపై పెద్దగానే చర్చ జరిగింది. అజ్ఞాతవాసికి ఇద్దరి అండ ఇలాంటి తాజా పరిస్థితుల నేపథ్యంలో అజ్ఞాతవాసి ఆడియో వేడుకకు చిరంజీవి, జూ. ఎన్టీఆర్‌లు హాజరవుతున్నారనే వార్త మీడియాలో హంగామా సృష్టిస్తున్నది. అయితే ఈ విషయంపై చిత్ర యూనిట్ గానీ, ఆయా హీరోల ఫ్యాన్స్ గానీ పెదవి విప్పడం లేదు. ఎన్టీఆర్ హాజరు వార్త నిజమే.. అజ్ఞాతవాసి ఆడియోకు చిరంజీవి, ఎన్టీఆర్ హాజరవుతున్న వార్త నిజమే అని కొన్ని వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఇందులో కొంత వాస్తవం ఉందనే మాట కూడా వినిపిస్తున్నది. ఎందుకంటే ఎన్టీఆర్ నటించే తదుపరి చిత్రం ఎస్ రాధాకృష్ణ నిర్మాణ సారథ్యంలోనే కావడంతో ఆ వార్త మరింత బలపడింది. జనసేనలోకి చిరంజీవి ఒకవేళ చిరంజీవి, తారక్ అజ్ఞాతవాసి ఆడియోకు హాజరైతే రాజకీయాల్లో కొత్త సమీకరణలకు తెర లేసే అవకాశం ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చిరంజీవి జనసేన పార్టీలో చేరుతారని, పార్టీలో కీలక బాధ్యతలను ఆయన స్వీకరిస్తారనే న్యూస్ ప్రచారంలో ఉంది. పవన్ కల్యాణ్‌కు ఎన్టీఆర్ అండ ఇక యంగ్ టైగర్ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే ఈ మధ్యకాలంలో అధికార పార్టీకి ఎన్టీఆర్ దూరంగా ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో పవన్, ఎన్టీఆర్ కలవడం వ్యూహాత్మకమే అనే మాట వినిపిస్తున్నది. పవన్‌పై ఎన్టీఆర్ సానుకూలత జనసేనకు కలిసి వచ్చే అంశం అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నాయి. ఆడియో వేడుకపై ఆసక్తి జనసేన విస్తృత ప్రచారం చేపట్టడంతో ఏపీలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అజ్ఞాతవాసి ఆడియో వేడుకలో రాజకీయంగా కొన్ని వ్యాఖ్యలను పవన్ కల్యాణ్ చేయాల్సి రావొచ్చు. దీంతో ఈ ఆడియో వేడుకకు చాలా రాజకీయ, సినీ ప్రధాన్యత ఏర్పడింది. ఈ వేడుకను తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆసక్తిగా చూసే అవకాశం ఉంది.




